


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 27-08-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 298 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## తాలిబన్లు ఇచ్చిన మాట తప్పారు

### అఖిలపక్ష సమావేశంలో కేంద్రమంత్రి జైశంకర్



న్యూఢిల్లీ: ఆఫ్ఘనిస్థాన్ (Afghanistan) లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, భారత ప్రభుత్వం చేపడుతున్న తరలింపు చర్యలపై కేంద్రమంత్రి జైశంకర్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరురిగింది. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితిపై వివిధ పార్టీల నేతలకు ఆయన వివరించారు. ఆఫ్ఘన్‌లో ప్రస్తుతం సంక్షోభం చాలా తీవ్రంగా ఉన్నదని, సాధ్యమైనంత ఎక్కువ మందిని అక్కడి నుంచి తరలించడానికి ప్రయత్నిస్తున్నామని జైశంకర్ చెప్పారు. బుధవారం 35 మందిని ఇండియాకు తీసుకొచ్చినట్లు తెలిపారు.

అయితే ఖతార్ రాజధాని దోహాలో జరిగిన శాంతి ఒప్పందంలో తాలిబన్లు తాము ఇచ్చిన మాటను నిలబెట్టు కోలేదని ఈ సందర్భంగా జైశంకర్ అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న వారిని తరలించడమే తక్షణ కర్తవ్యమని అఖిల పక్ష నేతలతో ప్రభుత్వం పేర్కొన్నది. దీర్ఘకాలికంగా ఆఫ్ఘనిస్తానీలతో స్నేహ సంబంధాలను ఆశిస్తున్నట్లు మంత్రి జైశంకర్ తెలిపారు.

## వారందరినీ క్షేమంగా తీసుకురావాలి

### : ఎంపీ మిథున్‌రెడ్డి

### అఫ్గనిస్తాన్‌లో పరిణామాలపై అఖిలపక్ష సమావేశం

### వైఎస్సార్‌సీపీ తరపున హాజరైన ఎంపీ మిథున్‌రెడ్డి



ఢిల్లీ: అఫ్గనిస్తాన్ పరిణామాలపై అఖిలపక్షం గురు వారం సమావేశమైంది. తాజా పరిస్థితిని ఫ్లోర్‌లీడర్లకు విదేశాం గ శాఖ వివరించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ మిథున్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశం అనంతరం మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, అఫ్గాన్‌లో చాలా మంది తెలుగువాళ్లు పనిచేస్తున్నారని.. వారందరినీ క్షేమంగా తీసుకురావాలని కోరామని తెలిపారు. దేశ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యూహాలను రూపొందించాలని సూచించామని పేర్కొన్నారు. ప్రతి అంశంలో ఆచితూచి వ్యవహరిస్తామని విదేశాంగ మంత్రి చెప్పారని మిథున్‌రెడ్డి తెలిపారు.

## ల్యాండ్ ఎక్విజేషన్ కు సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : ల్యాండ్ ఎక్విజెషన్ కు సంబందించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో ఎ .పి.ఐ.ఐ.సి, ఆర్.అండ్ .ఆర్, ఎన్ హెచ్ - 16, ఎన్.ఎ.ఓ.బి., పాడేరు గ్రీన్ క్యారిడార్, సబ్ కలెక్టర్ పాడేరు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రెండు వారాలకొకసారి భూ సంబంధిత పనులు, రోడ్ల అభివృద్ది పురోగతి పై సమీక్షా నిర్వహించడం జరుగుతుందన్నారు. దీరకాలంగా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాడేరు మండలాలలో అటవీ శాఖకు సంబందించి సమస్యలు ఉంటే అటవీ శాఖ అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ కు సూచించారు. ఎ.పి.ఐ.ఐ.సి భూములకు సంబందించి అటవీ మరియు ఉద్యానశాఖ అధికారులతో సమీక్షించు కోవాలన్నారు. ఎన్ హెచ్-16 సంబందించి ఆనందపురం - అనకాపల్లి రోడ్ల నిర్మాణాలు ప్రాధాన్యతను గుర్తించి వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. నక్కపల్లి ఎల్.ఎ రీ వెరిపికేషన్ చేసి ప్రభుత్వ, జిరాయితీ భూముల వివరాలను ప్రత్యేక కమీటీ వేసి ఫీల్డ్ సిబ్బంది వ్యక్తిగతంగా తనిఖీలను చేసి 2,3 రోజుల్లో సంబందిత నివేదికను అందజెయాల్సింది గా నర్సీపట్నం ఆర్ డి ఓ ఆర్.గోవిందరావు ను ఆదేశించారు. ఎన్.ఎ.ఓ.బి , ఆర్.అండ్.ఆర్ ప్యాకేజ్ కు సంబందించి మత్స్యశాఖ జెడి తో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా అనకాపల్లి ఆర్.డి.ఓ.సీతారామారావు ను అదేశించారు. జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద జిల్లాలోఉన్న డివిజన్లలో నాలుగు మండలాలలో గల నాలుగు గ్రామాలలో డ్రోన్ ల ద్వారా భూ సర్వే జరిగిందని రైతులకు సర్వే నిర్వహణపై

తరువాయి 2లో..

# సెకండ్ వేవ్ మధ్యలో ఉన్నాం..

### వచ్చే రెండు నెలలే అత్యంత కీలకం : కేంద్రం



దిల్లీ: దేశంలో ప్రస్తుతం కరోనా సెకండ్ వేవ్ కొనసాగుతోందని కేంద్రం హెచ్చరించింది. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో అనేక పండుగలు ఉండటంతో కరోనా నియంత్రణలో ఆ రెండు నెలలే అత్యంత కీలకమని తెలిపింది. ప్రజలంతా తగిన జాగ్రత్తలతో పండుగలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేసింది. దేశంలో కొవిడ్ పరిస్థితులపై కేంద్ర ఆరోగ్యశాఖ అధికారులు మీడియాతో మాట్లాడారు. వ్యాక్సిన్లు వ్యాధి నుంచి రక్షణ మాత్రమే కల్పిస్తాయని, అందువల్ల వ్యాక్సినేషన్ తర్వాతా ప్రతిఒక్కరూ మాస్కులు తప్పనిసరిగా వాడాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా గత వారంలో నమోదైన మొత్తం కొవిడ్ కేసుల్లో 58.4శాతం ఒక్క కేరళలోనే నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో 3.33లక్షల క్రియాశీల కేసులు ఉండగా.. వాటిలో లక్షన్నరకు పైగా కేరళలోనే ఉన్నాయన్నారు. ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో 10 వేలు నుంచి లక్ష మధ్య ఉండగా.. 31 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో మాత్రం 10వేల కన్నా తక్కువ ఉన్నట్టు వివరించారు. దేశంలోని 41 జిల్లాల్లో వీక్లీ పాజిటివిటీ రేటు 10శాతం కన్నా ఎక్కువగానే

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 1,539 కరోనా కేసులు

అమరావతి: ఏపీలో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత 24 గంటల్లో 67,590 కరోనా పరీక్షలు నిర్వహించగా, 1,539 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. గడచిన 24 గంటల్లో 1,140 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటివరకు 1979504 మంది డిశ్చార్జ్ అయ్యారు. గత 24 గంటల్లో కరోనా బారినపడి చిత్తూరులో ముగ్గురు, కృష్ణాలో ముగ్గురు, ప్రకాశంలో ఇద్దరు, తూర్పుగోదావరి, కర్నూలు, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున 12 మంది మరణించారు. దీంతో ఇప్పటివరకు 13778 మంది మృతి చెందారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14448 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 2007730కి చేరింది. ఏపీలో ఇప్పటివరకు 2,63,37,946 కరోనా పరీక్షలు నిర్వహించారు.

## సముద్రంలో అల్లకల్లోలం... ముందుకొచ్చి.. వెనక్కి మళ్లి..

తూర్పుగోదావరి: అంతర్వేదిలో మరోసారి సముద్రం వెనక్కి మళ్లింది. అన్నా చెల్లెలు గట్టు సమీపంలో 500 మీటర్లు ముందుకు వచ్చి, నాలుగు గంటల వ్యవధిలోనే మళ్లీ వెనక్కు వెళ్లింది. సముద్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, పౌర్ణమి పోటుతో అంతర్వేది బీచ్‌లో సముద్ర కెరటాలు ఎగసిపడ్డాయి. కెరటాలు తీరాన్ని దాటుకుని ముందుకు చొచ్చుకు రావడంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నెలలో అమావాస్య పోటుతో ఆరు రోజులు పాటు ఉగ్రరూపం దాల్చిన సముద్రం ప్రస్తుతం పౌర్ణమి పోటుకు అదే రీతిలో భయపెడుతోంది. కెరటాల ఉధృతికి ఇప్పటికే బీచ్ ఒడ్డున ఉన్న షాపులు ధ్వంసమయ్యాయి. అలాగే షాపులకు చేర్చి కట్టిన పెద్ద భవనం కూడా కోతకు గురవుతోంది. ఇదిలా ఉండగా, మరోసారి సముద్రం వెనక్కి మళ్లింది.

## 'సిటిజన్ అవుట్ రీచ్' కార్యక్రమం ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన దోమలు వృద్ధి చెందకుండా, తద్వారా మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "సిటిజన్ అవుట్ రీచ్" కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై చర్యలు, కోవిడ్ వ్యాక్సినేషన్ మెగా డ్రైవ్ కార్యక్రమాలపై అందరు విభాగాధిపతులు, జోనల్ కమిషనర్లు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్లుతో జివిఎంసి పాత సమావేశం మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల వార్డు సచివాలయాలలో అందిస్తున్న సేవలను ప్రజలకు మరింత చేరువు చేయుటకై రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సిటిజన్ అవుట్ రీచ్ (Citizen Outreach Program) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కమిషనర్ తెలిపారు. వార్డు సచివాలయల ద్వారా 543 పైగా సేవలను ప్రజలకి అందచేస్తూ జీవన విధానం మెరుగయ్యేందుకు ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సిటిజన్ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఆఖరి శుక్ర, శనివారాల్లో ప్రతి ఇంటికి సచివాలయ కార్యదర్శులు మరియు వాలంటీర్లు తప్పనిసరిగా వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్ ను చూపుతూ, ఏ యే నెలలలో, ఏ యే పథకాలు అమలు అవుతాయనే విషయాలను ప్రజలకు క్లుప్తంగా తెలియజేయాలన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శుల పేర్లు, ఫోన్ నెంబర్లు, విధి విధానాలుతో కూడిన వివరాలను ప్రతీ ఇంటికి వార్డు కార్యదర్శుల ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. వీటికి సంబంధించిన వార్డు సచివాలయ శాఖ వారి కరపత్రాల ద్వారా ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలు, సేవలు విషయమై అవగాహనను వివరిస్తూ ప్రజలకు తెలియజేయాలన్నారు. రేపటి నుండి ఈ కార్యక్రమం మొదలు అవుతుందనీ, దీనికి సంబంధించి మీ వార్డు అడ్మిన్ ఆధ్వర్యంలో ఈ రోజు తుది కార్యాచరణ రూపొందించ బడుతుందని, రేపటి నుండి రెండు రోజులు జరుగు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క వార్డు వాలంటీర్ అందుబాటులో ఉండాలని, ఏ వాలంటీర్ విధులకు గైర్హాజరు కాకూడదనీ కమిషనర్ అధికారులకు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతున్నందున వాటిని నివారించుటకు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా సచివాలయ కార్యదర్శులు, మలేరియా సిబ్బంది, వార్డు స్పెషలాఫీసర్లతో కలిసి ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే జరపాలన్నారు. ప్రతి ఇంటిలో దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను, పరిసరాలను గుర్తించి యాంటీ లార్వా ఆపరేషన్(ఎ.ఎల్.ఒ) జరపాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్టెన్సిల్ పై వెళ్ళిన అధికారి సంతకం మరియు నివాసితుల సంతకం చేయించాలని తెలిపారు. ఈ విధులు నిర్వహనలో ఎవరైనా అశ్రద్ధ కనబరిస్తే వారి జీతాలు నిలిపివేయమని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలనే విషయాన్ని, చేపట్టవలసిన చర్యలను ప్రజలకు అవగాహన పరచాలన్నారు. ప్రతి శుక్రవారం మలేరియా సిబ్బంది దోమలు వృద్ధి చెందే ఖాళీ ప్రదేశాలను, మేజర్ డ్రైన్లను, నీటి గుంటలను తదితర వాటిపై

తరువాయి 2లో..





విశాఖపట్నంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న వైసిపి మహిళ నాయకురాలు పేడాడ రమణకుమారి. ఈ సందర్భంగా రమణి కుమారి ని విశాఖపట్నంలో తాజా రాజకీయ పరిస్థితులను స్పీకర్ తమ్మినేని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పేడాడ నర్సింగరావు పాల్గొన్నారు.

## మైగ్రేషన్ సర్టిఫికేట్ కు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

శ్రీకాకుళం : మైగ్రేషన్ సర్టిఫికేట్ కావలసిన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి పగడాలమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని 2020-2021 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు ఇతర రాష్ట్రాలకు వెళ్ల వారికి మైగ్రేషన్ సర్టఫికేట్ ను ఈ సంవత్సరం నుండి ఆన్ లైన్ ద్వారా డౌన్ లోడ్ చేసుకొనుటకు అవకాశం కలిపించడమైనదని ఆ ప్రకటనలో తెలిపారు. ఫీజు రూ .80/- లు ఆన్ లైన్ ద్వారా చెల్లించాలని, 2004 నుండి 2020 విద్యా సంవత్సరాలలో పదవ తరగతి ఉత్తీత్ణులైన విద్యార్థులు కూడా మైగ్రేషన్ సర్టిఫికేట్ కావలసిన వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. www.bse.ap.gov.in వెబ్ సైట్ నందు గల విధి విదానములను అనుసరించి ఆన్ లైన్ లో మైగ్రేషన్ సర్టిఫికేట్ సర్టిఫికేట్ డౌన్ లోడ్ చేసుకోవలసినదిగా ఆ ప్రకటనలో వివరించారు.

## దోమలు వృద్ధిని అరికట్టండి

### - జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని వార్డులలో గల ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా అన్ని వార్డులలో దోమలు వృద్ధిని అరికట్టే చర్యలు అధికారులు నిత్యం చేపట్టాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు అన్నారు. గురువారం ఆయన 6వ జోనులో, 73 వార్డు గాజువాక కణితి రోడ్డు, 68 వార్డు అక్కిరెడ్డిపాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఆయన ముందుగా 73 వార్డు కణితి రోడ్డులో కైలాష్ నగర్ లో నమోదైన డెంగ్యూ వ్యాధి సోకిన తేజస్విని ఇంటిని పరిశీలించారు. ఆ ఇంటిలో దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను పరిశీలించి, ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించారు. ఆ పరిసరాలలో ప్రతి ఇంటిలో దోమలు వృద్ధి చెందకుండా ఎ.ఎల్.ఒ. చర్యలు చేపట్టారు.

అనంతరం, 68 వార్డు అక్కిరెడ్డిపాలెంలో ఇంటింటా దోమలు నివారణకు చేపడుతున్న చర్యలను, సిబ్బంది విధులను తనిఖీ చేశారు. అక్కడున్న సచివాలయ సిబ్బంది యాప్ ద్వారా ఎన్ని ఇళ్లకు వెళ్లి దోమల నివారణ చర్యలు చేపట్టారు? ఎంతమంది ప్రజలకు అవగాహన కల్పించారు? అనే విషయాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ నిత్యం దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, తద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధులను నియంత్రించగలమని, అందుకు ప్రతిరోజు మలేరియా, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన పరచాలని శానిటరీ ఇన్స్పెక్టర్ల కు, మలేరియా ఇన్స్పెక్టరుకు, సచివాలయ సిబ్బందికి, అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు సంతోష్, నర్సింగరావు వార్డు సచివాలయ సిబ్బంది, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ఎ.ఆధ్వర్యంలో ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు



మధురవాడ: మథర్ తెరిసా జయంతిని పురస్కరించుకుని ఆర్.ఎస్.ఎ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైన్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో ఆర్.నరసింహమూర్తి, నార్త్ సబ్ డివిజన్ ఏ.సి.పి కె.కుమారస్వామి,జీవీఎంసీ జోన్-2 కమీషనర్ బొడ్డేపల్లి రాము, పి.ఎమ్.పాలెం సి.ఐ అడబాల రవికుమార్,మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కా శ్రీధర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా మథర్ తెరిసా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెగా రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి మాట్లాడుతూ రక్తదానం చేసిన ఆర్.ఎస్.ఏ యువకులను అభినందించారు. రక్తసేకరణలో ప్రధాన భూమిక పోషించిన లైన్స్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు,వారిసిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. నార్త్ సబ్ డివిజన్ ట్రాఫిక్ ఏ.సి.పి కె.కుమారస్వామి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్త దానం విశేషమైనది, మీరు చేసే ఈ రక్తదానం ఆపదలో ఉన్న ఓనిండు ప్రాణాన్ని రక్షిస్తుందని. యువత విధిగా రక్తదానంని అలవాటు చేసుకోవాలని కోరారు.

ఆర్.ఎస్.ఏ వెల్ఫేర్వ్ అసోసియేషన్ మానవతా దృక్పధంతో చేస్తున్న సేవలు అభినందనీయమని, యువత చెడు మార్గాలను వీడి, సన్మార్గంలో ప్రయాణించాలని పి.ఎమ్.పాలెం సి.ఐ.రవికుమార్ అన్నారు. లైన్స్ బ్లడ్ బ్యాంక్ఆర్.ఎస్.ఏ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదాన శిబిరంలో 60 మంది దాతలు రక్త దానం చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సునీల్ పోలిమాటి, కార్యదర్శి అధికారుల కాళిదాసు, కోశాధికారి బుజ్జి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు జీలకర్ర గణేష్, గౌరవ సలహాదారులు పెంకి దయానంద్,ఎ.కేశవ, ఉపాధ్యక్షులు ఉగ్గిన నాగరాజు,దత్తహరి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కెల్లాచిన్న, ఉప కార్యదర్శి గంటాసురేష్, ఉప కోశాధికారి శశి యాదవ్, కమిటీ సభ్యులు ధర్మ, అప్పలరెడ్డి, రాజేష్, మురళి, దావీదు. సంతోష్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపకార వేతనముల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం : మైనారిటీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, మెరిట్ కం మీన్స్ జాతీయ ఉపకారవేతనముల కొరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖా అధికారి బి.అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. తే.23.08.2021ది నుండి online website open కాబడి ఉన్నదని, జిల్లాలోని మైనారిటీలకు చెందిన (ముస్లింలు, క్రిస్టియన్ లు, జైనులు, బుద్ధులు, పార్శీకులు,సిక్కులు) విధ్యార్దులు ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ మరియు మెరిట్ కం మీన్స్ జాతీయ ఉపకార వేతనముల కోసం ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ధరఖాస్తులు ఆన్ లైన్ లో చేసుకోవాలని, పాత అభ్యర్థులు రెన్యువల్ చేసుకోవాలన్నారు. అర్హత గల మైనారిటీ విధ్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. EKYC ద్వారా రిజిస్టరు చేసుకోవల్సిన కళాశాల/పాఠశాల యాజమాన్యం కూడా వెంటనే రిజిష్టరు చేసుకోవాలని తెలిపారు. తమ పాఠశాల/కళాశాలలో విధ్యార్థులచే జాతీయ ఉపకార వేతనముల కోసం ధరఖాస్తులు చేయించాలని తెలియజేశారు. జాతీయ ఉపకార వేతనముల ధరఖాస్తు చేసుకోవడానికి National Scholarship Portal : www.scholarships.gov.in ఆన్ లైన్ వెబ్ సైట్ నందు ప్రీమెట్రిక్ జాతీయ ఉపకార వేతనముల విధ్యార్థులు నవంబరు-15-2021 లోగా ధరఖాస్తు చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మెట్రిక్ మరియు మెరిట్ కం మీన్స్ జాతీయ ఉపకార వేతనముల విధ్యార్థులు నవంబరు-30-2021 దూర ప్రాంతాల వారు/కొండ ప్రాంతాల వారు Mobile App-National Scholarship (NSP) ని ఉపయోగించి నవంబరు-15 వ తేదీ లోపు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. డిసెంబరు-15-2021. తేదీ లోగా ఆన్ లైన్ లో వచ్చిన జాతీయ ఉపకార వేతనముల ధరఖాస్తులు పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు మైనారిటీ సంక్షేమ కార్యాలయం, విజయనగరం/శ్రీకాకుళం వారికి ఆన్ లైన్ లో పంపాలన్నారు. వివరాల కోరకు జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం, కలక్టరేట్ కాంపౌండ్, విజయనగరం జిల్లా లో ఫోన్ నెంబర్ 8500974866, 6281949392, 9848511483 లో సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

మొదటి పేజీ తరువాయి

## సెకండ్ వేవ్ మధ్యలో ఉన్నాం..

ఉందని తెలిపారు.

**సెకండ్ వేవ్ మధ్యలో ఉన్నాం..**

దేశం కొవిడ్ సెకండ్ వేవ్ మధ్యలో ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ అన్నారు. నిన్న నమోదైన 46వేల కొత్త కేసుల్లో దాదాపు 58శాతం కేరళలోనే వెలుగుచూసినట్టు ఆయన వెల్లడించారు. మిగతా రాష్ట్రాల్లో మాత్రం కొవిడ్ తగ్గుదల ట్రెండ్ కనబడుతోందన్నారు. దేశంలోని మొత్తం క్రియాశీల కేసుల్లో ఒక్క కేరళ రాష్ట్రంలోనే 1,70,829 (51.19%) ఉండగా.. మహారాష్ట్రలో 53,695 (16.01%), కర్ణాటక 19,344 (5.8%), తమిళనాడు 18,352 (5.5%), ఆంధ్రప్రదేశ్‌లో 14,061 (4.21%)గా ఉన్నట్టు వివరించారు. అలాగే, 24గంటల వ్యవధిలో 80లక్షల డోసులు పంపిణీ చేసినట్టు తెలిపారు. జూన్ తొలి వారంలో 100కి పైగా కేసులు 279 జిల్లాల్లో నమోదవ్వగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 41 జిల్లాలకు చేరిందని తెలిపారు. రికవరీ రేటు పెరుగుతోందని, ప్రస్తుతం 97శాతానికి పైగా ఉన్నట్టు పేర్కొన్నారు.

## 'సిటిజన్ అవుట్ రీచ్' కార్యక్రమం ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు

దృష్టి సారించి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజా ప్రతినిధులు, నివాసిత సంక్షేమ సంఘ సభ్యులతో కలసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాధి ప్రజలకు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టుటకు కోవిడ్ వ్యాక్సినేషనే ప్రధాన భూమిక అని కమిషనర్ అన్నారు. ఈ విషయమై శనివారం, 28వ తేదీన బీమెగా వ్యాక్సినేషన్ డేగా ప్రకటించడమైనదన్నారు. అదే రోజు ఒక లక్ష మందికి పైగా 18 సంవత్సరాలు నిండిన వారందరికీ, గర్భిణీ స్త్రీలకు, ఐదు సంవత్సరాలు పిల్లలున్న తల్లులకు కోవాగ్జిన్, కోవిషీల్డ్ వ్యాక్సిన్లు వేయడం జరుగుతుందని కమిషనర్ అన్నారు. ఈ వ్యాక్సినేషన్ అన్ని ప్రాథమిక కేంద్రాల్లో, వార్డు సచివాలయాల్లో వేయుటకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ విషయమై వార్డు వాలంటీర్లు, వార్డు సెక్రటరీ ద్వారా అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లకు, వార్డు స్పెషల్ ఆఫీసర్లకు కమిషనర్ ఆదేశించారు.

## ల్యాండ్ ఎక్విజెషన్ కు సంబందించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

అవగాహన కలిగించి హద్దులను చూపించాల్సి ఉంటుందన్నారు. ఆగష్టు 31వ తేదీ నాటికి సర్వేకు సంబందించిన మార్కింగ్ ను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాలరెడ్డి, డి.ఆర్. ఒ శ్రీనివాసమూర్తి, ఎన్.హెచ్-16, ఎ.పి.ఐ.ఐ.సి, ఎన్.ఎ.ఓ.బి, కె.ఆర్.ఆర్.సి , ఎఫ్.ఎస్.ఓ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, తదితర శాఖల అధికారులు హాజరైయారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దృష్టి పెట్టండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టరు జి.సృజన



విశాఖపట్నం : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ డాక్టరు జి . సృజన శానిటరీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె 2వ జోన్ 9 వార్డు పరిధిలో దయాల్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, కాలువలలో స్ప్రేయింగు చేయించాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, వారంలో ప్రతి శుక్రవారం "డ్రై డే" గా పాటించేలా చూడాలని, డెంగ్యూ, మలేరియ కేసులు నమోదు అవకుండా చూడాల్సిన బాధ్యతా మలేరియా సిబ్బందిపై ఉందని కమిషనర్ తెలిపారు. రోడ్లు ఊడ్చటం లేదని, కాలువలు శుభ్రపరుచుట లేదని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొనిరాగా, ఎందుకు సరిగా పనిచేయుటలేదని, ఇక మీదట ఈ విధంగా ఫిర్యాదు రాకూడదని, వచ్చిన యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేయాలని, ఏ పనికి నిర్దేశించిన పారిశుధ్య కార్మికులను ఆ పనికే ఉపయోగించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టరు కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, 2వ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, కార్యనిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, ఎఎంఒహెచ్ డాక్టరు కిషోర్, ఎసిపి భాస్కరబాబు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహాయం చేయడాఇనికి డబ్బు కంటే మంచి మనసు అవసరం!



విశాఖపట్నం : పేద, బడుగు, బలహీన వర్గాలకు సహాయం చెయ్యడానికి ఉండాల్సింది డబ్బు కాదని, మంచి మనస్సు అని న్యూ హోప్ వైజాగ్ చారిటీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ పేర్కొన్నారు. సేవా తత్పరత యొక్క నిజమైన అర్థాన్ని ఈ సమాజానికి నేర్పిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, భారతరత్న మదర్ థెరిస్సా 111వ జయంతి సందర్భంగా గురువారం నగరంలోని పెదవాల్తేరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ నిరాశ్రయుల వసతి గృహం లోని నిరాశ్రయులకు ఆయన పండ్లు, బిస్కట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడానికి ముందుగా మనకి ఉండాల్సింది డబ్బు కాదని, సహాయం చెయ్యాలనే మంచి మనసు మనకి ఉంటే మిగిలినవన్నీ సులువుగా సమకూర్చుకో గలుగుతా మన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ ఉత్తరాంధ్ర అభివృద్ధికి, ఈ ప్రాంత యువతకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించే సదుద్దేశ్యంతో, నాకు జన్మనిచ్చిన ఉత్తరాంధ్ర బిడ్డగా న్యూ హోప్ వైజాగ్ చారిటీ అనే స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి ఈ ప్రాంత ప్రజానీకానికి సేవ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత యువత అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నైట్ షెల్టర్ మేనేజర్ అవాల మురళి, కేర్ టేకర్ పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్ధార్థ కు శుభాకాంక్షలు తెలిపిన జి.వి.ఆర్



మధురవాడ: మహా విశాఖ జోన్ 2 పరిధి 6 వ వార్డ్ బక్కన్నపాలెం కు చెందిన వైయస్సార్సిపి యువ నాయకు, నగరాల యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గరే వెంకట రమణ (జి.వి.ఆర్) గురువారం బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లో గల తన నివాసంలో కలిశారు. ఇటీవలే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్ పర్సన్ గా నియమితులైన బైరెడ్డి సిద్దార్థ రెడ్డిని ఘనంగా దుస్సాలువ వేసి సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. విశాఖలో గల తమ స్వగ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేసి బైరెడ్డి సిద్దార్థరెడ్డి ని సన్మానించదలిచామని, ఆయన త్వరలోనే వస్తారని, తేదీని త్వరలోనే వెల్లడిస్తామని జి.వి.ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏయూను సందర్శించిన ఎయిర్ కమోడోర్ వి.ఎం.రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సదర్ ఎయిర్ కమాండ్(త్రివేంద్రం) ఎయిర్ కమోడోర్ వి.ఎం.రెడ్డి గురువారం ఉదయం ఏయూను సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. ఏయూతో సంయుక్తంగా రక్షణ రంగ ఉద్యోగు లకు కోర్సుల నిర్వహణ తదితర అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా వి.ఎం రెడ్డిని వర్సిటీ తరపున సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో ఏయూ రిజి స్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సిడిఎస్ సెంటర్ సమ న్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.


ఎయిర్ కమోడోర్ వి.ఎం రెడ్డిని సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

# అడ్మిరన్ లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీ నుండి విషవాయువు లీక్

## భయందోనలో తాడి గ్రామస్తులు






పరవాడ : మండలం లోని జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో అడ్మిరన్ లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీలో ట్యాంక్ నుండిఫ్లోర్ సల్ఫ్యూనిక్ యాసిడ్ విషవాయువువెలువడడం వలన కార్మి కులు, పరిశ్రమ ఆనుకొని ఉన్న చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు విష వాయువు పిల్చలేక ఉక్కిరి బిక్కిరి అయి భయాందోళనలకు గురి అయ్యారు. ప్రాణ నష్టం ఏమీ లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విషయం తెలుసు కున్న ఆర్డీఓ కిషోర్, తాహాశీల్దార్ బీవీ.రాణి, సీఐ ఉమామహేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాడి గ్రామస్తులు తాడి గోవింద్, కృష్ణ, నదియా తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత మదర్ థెరిసా

## జివియంసి 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : కష్టాల్లో ఉన్న వారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత మదర్ థెరిసా అని జీవీఎంసీ 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అన్నారు. మదర్ థెరిసా జన్మదిన శుభ సందర్భంగా వార్డు లోని జీవీఎంసీ ప్రైమరీ పాఠశాల లో ఆమె చిత్ర పటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విల్లూరి మాట్లా డుతూ ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి కలకత్తా మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా అన్నారు. తోటివారికి సాయం చేయ డానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసి, కష్టాల్లో ఉన్నవారికి వెతికి మరీ సాయమందించి అమ్మగా మారిందన్నారు. భారతీయులతో అమ్మ అని పిలిపించుకున్న మహోన్నత వ్యక్తి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అన్నారు. ఆమెను స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు పళ్ళు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని మదర్ చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు.

# మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ ని

## మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత దొమ్మేటి రమణ బృందం



గాజువాక : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసం లో గురువారం గాజువాక బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు దొమ్మేటి రమణ బృందం మర్యాద పూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా దొమ్మేటి రమణ మాట్లాడుతూ త్వరలో ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్ట బోతున్న మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించు కునేటట్లు పార్టీ భాలోపేతనికి కృషి చేస్తు న్నట్లు తెలిపారు.

నాయకులు దొమ్మేటి రమణతో వైఎస్ జగన్నాథరావు, బీసీ సెల్, వజ్జిపర్తి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతనిధి తెడ్డు రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో

# మదర్ తెరిసా జయంతి వేడుకలు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ఈరోజు సంఘం కార్యా లయంలో మదర్ తెరిసా గారి యొక్క జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సంఘం ఉపాధ్యక్షురాలు మాజీ కార్పొరేటర్ ఆలేటి హేమలత గారు మదర్ తెరిసా గారి యొక్క చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ మదర్ తెరిసా గారి స్ఫూర్తి తోనే తాము ఈ సంఘం స్థాపించారని మదర్ తెరిసా గారు సేవ అనే పదానికి నిర్వచనం అని ఆమె ఎక్కడా విదేశాల్లో పుట్టి భారతదేశంలో ఎనలేని సేవలు చేసిందని ఆమె చేసిన సేవలకు గుర్తుగా భారతదేశం పద్మశ్రీ అవార్డు భారత రత్న అవార్డులు ఇవ్వడమే కాకుండా నోబుల్ బహుమతి కూడా ఆమెకు సొంతం అయింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు సిటీ మోటార్స్ వెంకటేశ్వర గారు మాట్లాడుతూ మదర్ తెరిసా పేరు మీదుగా ఎన్నో విద్యాసంస్థలు హాస్పిటల్స్ మిషనరీ ట్రస్ట్ ఇప్పటికీ నిర్వహిస్తున్నారని తెలియజేశారు మరో సీనియర్ నాయకులు కోట రమేష్ మాట్లాడుతూ ఈమె మన భారతీయ సంతతి కాకపోయినప్పటికీ మన భారతదేశానికి మన భారత పౌరులకు ఎంతో సేవ చేశారని ఇటువంటి సేవ మూర్తులు మళ్లీ పుట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సిటీ మోటార్స్ వెంకటేశ్వరావు కోట రమేష్ కొయ్య రామకృష్ణ పిల్ల అప్పారావు కోటా కాత్యాయిని బోధల రమేష్ కండిపిల్లి నర్సింగ్రావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోకి 'అల్లం'రామ అప్పారావు

- కండువా కప్పి ఆహ్వానించిన పీఏసీ కార్యవర్గ సభ్యులు కోన తాతారావు
- కష్టపడే పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీ ఆదరణ తో పాటుఅండగా ఉంటుంది
- జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త పి.వి.ఎస్.ఎన్.రాజు


అల్లం రామ అప్పారావును కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జనసేన నాయకులు కోన తాతారావు, పి.వి.ఎస్.ఎన్ రాజు

చోడవరం : మండలం లోని గోవాడ గ్రామ పంచాయతీకి చెందిన వైసిపి సీనియర్ నాయ కులు, మాజీ ఎంపిటిసి సభ్యురాలు అల్లం మాధవి, అల్లం రామ అప్పారావు గురువారం జనసేన పార్టీలోకి తన అనుచరులతో కలిసి చేరారు. గాజువాక లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ పీఏసీ కార్యవర్గ సభ్యులు కోన తాతారావు రామ అప్పా రావుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. అనంతరం జనసేన పార్టీ చోడవరం నియోజక వర్గ సమన్వయకర్త పి వీఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ జనసేన అధినేత, పవన్ కళ్యాణ్ సిద్ధాంతా లకు అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, కష్ట పడిన ప్రతి ఒక్కరిని పార్టీ ఆదరించడం తో పాటు, అండగా నిలుస్తుం దన్నారు. రాబోయే రోజుల్లో జనసేన విజయం సాధించడమే లక్ష్యంగా గ్రామాలు మండలాల, నియోజక వర్గాల వారీగా కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని దానికి జనసేన సైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రామ అప్పారావు లాంటి కష్టపడే తత్వం గల నాయకులు పార్టీలోకి రావడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు రమేష్, గూనురు ములి నాయుడు, ఏడువాక శ్రీను, ఏడువాక నూకరాజు, బండి బుజ్జి, వేపాడ చిరంజీవి, తాసు బెల్లి సునీత, ధర్మ శెట్టి దాలినాయుడు, బేర సన్యాసిరావు, కరణం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సుత్తమ్మ దేవాలయ మాన్యం భూములు పరిరక్షించాలని

## మంత్రి అవంతి శ్రీనివాస్ వినతి పత్రం



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామంలో సుత్తమ్మ దేవాలయ మాన్యం భూములు పరిరక్షించాలని కోరుతూ గురువారం చిప్పాడ మాజీ సర్పంచ్ సరగడ రఘునాథ రెడ్డి, సర్పంచ్ వెంపాడ సూరిబాబు, గ్రామ పెద్దలు,మెంబర్లు,దుర్గా భవానీ పీఠం, అయ్యప్ప పీఠం,గ్రామ యువత మంత్రి అవంతి శ్రీనివాస్ ఇంటిలో ని కలిసి వినతి పత్రం సమర్పించారు. కొన్ని వందల ఏళ్ల క్రితం నాటి ఈ మాన్యం భూమి పై సర్వ హక్కులు సుత్తమ్మ దేవాలయము నాకు చెందుతాయని వివరించారు. ఈ భూమి కి వారసులమంటూ కొందరు ఈ భూమిని కొట్టేయడానికి ప్రయత్నాలు చేసి స్తంభాలు వేయగా గ్రామ కమిటీ తీర్మానం అనంతరం అందరూ ఏకమై వాటిని తొలగించారు. భూములు రేట్లు పెరగడం తో దుర్బుద్ధితో దేవా లయాల మాన్యం భూములు ఆక్రమణకు సిద్ధం అవుతున్నారని దేవాలయ భూములు పరిరక్షించాలని కోరుతూ చిప్పాడ పరిసర 14 గ్రామాల ప్రజలతో సంతకాల సేకరణ చేశారు. హిందూ ధర్మ పరిరక్షణలో దేవా లయాల మనుగడ ప్రాముఖ్యత తమకు తెలియనిది కాదని సుత్తమ్మ తల్లి దేవాలయ మాన్యం భూమి సమస్య పరిష్కరించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని మాజీ సర్పంచ్ రఘునాథ రెడ్డి తెలియజేశారు. ఈ భూమి కి వారసుల మంటూ కొందరు ఈ భూమిని కొట్టేయడానికి ప్రయత్నాలు చేసి స్తంభాలు వేయగా గ్రామ కమిటీ లో మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు,వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ సరగడ రఘునాథరెడ్డి సుత్తమ్మ గుడి కమిటీ పెద్దలు తీర్మానం అనంతరం గ్రామస్థులు అందరూ ఏకమై అక్రమంగా వేసిన స్థంబాలను తొలగించారు.

# నిరుపేదల పాలిట..'అక్షయ పాత్ర'

## నిస్వార్ధ సేవకు మారుపేరు.. వివేకానంద సంస్థ- ద్రోణంరాజు శ్రీవాత్సవ

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ



విశాఖపట్నం : 'అక్షయ పాత్ర ఫౌండేషన్' నిరుపేదల పాలిట..'అక్షయపాత్ర' అని, కరోనా కష్టకాలంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిందని.. వైకసీపీ యువ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ కొనియాడారు. వివేకానంద సంస్థ ఆ ద . ్ వ ం ్ య ం ల ో . . జరుగుతున్న..సేవాకార్యక్రమాల్లో.. నిర్విరామంగా సేవలందిస్తున్న మహిళలకు..అక్షయ పాత్ర ఫౌండేషన్ నిత్యావసర వస్తువులను ద్రోణంరాజు శ్రీవాత్సవ చేతుల మీదుగా అందజేసింది. కరోనా కష్టకాలంలో.. వివేకానంద సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలు వెల కట్టలేని వని అభినందించారు. నిస్వార్ధ సేవకు మారుపేరు వివేకానంద సంస్థ అని కొనియాడారు. 124 రోజుల్లో.. 36, 400 మంది అన్నార్తులకు భోజనం అందిం చడం సామాన్యమైన విషయం కాదని ప్రశంసించారు. అన్ని వేళల్లో సంస్థకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైసీపీ నాయకులు కొల్లి సింహాచలం, రవీంద్ర భరత్, వీర, బండారు గజపతి స్వామి, సి.హెచ్. పైడ్రాజు, జి. లక్ష్మణ్, అల్లుమల్లు సోంబాబు పాల్గొన్నారు.

# బ్యాలెట్ బాక్సులు వద్ద కాపలాగా ఉన్న సిబ్బంది పనితీరుపై ఆరా

గొలుగొండ : బ్యాలెట్ బాక్సులు వద్ద కాపలాగా ఉన్న సిబ్బంది పనితీరుపై ఐదవ బెటాలియన్ అధికారి డిఎస్పీ వెంకటేశ్వరరావు ఆరా తీశారు. గొలుగొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగి నాలుగు నెలలు పూర్తి అవుతున్న నేటికీ బ్యాలెట్ బాక్సులు లెక్కింపు చేయకపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరుపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బ్యాలెట్ బాక్స్ల వద్ద రోజూ ఎనిమిది మంది విధులు నిర్వహిస్తున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాటిలో భాగంగా ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు.


. గౌరవ వందనం చేస్తున్న దృశ్యం

## అక్రమ మద్యం స్వాధీనం - ముగ్గురు అరెస్టు

అచ్యుతాపురం : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని , అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్ర గురువారం తెలిపారు . మండలంలో చోడపల్లి గ్రామానికి చెందిన అనుసూరి అప్పలరాజు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా 16 బాటిల్ లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న మడ్డు రాజును నుండి 8 బాటిల్ లు , ఎన్నంశెట్టి మహేశ్వరరావు నుండి 8 బాటిల్ లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు.

# విజయభాను సంపాదకీయం

## శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ....

మన దేశం ఏ సమస్యల్లో చిక్కుకున్నా సామరస్యంతో, శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ ఏ దేశంపైనా దాడి చేయలేదని, చైనా వలె ఆకస్మిక దురాక్రమణలకు పాల్పడలేదని పీవీ అన్నారు. దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చైనాతో యుద్ధం సమయంలో దేశ యువతనుద్దేశించి పీవీ నరసింహారావు రాసిన ప్రత్యేకం వ్యాసం ఇది.

గత పదిహేనేండ్లలో మన విదేశాంగ ఆంతరంగిక విధానాల్లో బింబప్రతిబింబ భావమెంత వరకు కనిపించింది? ప్రపంచ దేశాలన్నింటికీ శాంతిపాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర ఆంతరంగిక వ్యవహారాల్లో అశాంతి మార్గాలను అవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్బోధించిన మనం అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశమివ్వకూడదు.

మన దేశం శాంతి కాముకదేశం. మన జాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలు దువ్వలేదు. మరొక దేశంపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగం పైన కన్ను వేయలేదు. విశ్వ మానవ సౌభ్రాతృత్వానికీ, శాంతియుత సహజీవనానికీ మనమే బాటలు వేశాం. ఎంత విషమ సమస్యనైనా సరే, సామరస్యం ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించాం. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మన సంప్రదాయం.

కానీ కాలం తారుమారైంది. శాంతికాముకత్వమంటే బలహీనత అనీ, సామరస్య ప్రవృత్తి అంటే చేతగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియత్వమనీ- మన పొరుగుదేశమైన చైనా పాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారైనందున శత్రుదేశమేదీ అనువుగా కనపడలేదని మిత్రదేశంపైనే బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల కనీవినీ ఎరుగని అమానుషత్వం, శఠత్వం, సామ్రా జ్య కాంక్ష వారివేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించుకున్నారు. అయితే చైనా సేనల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింత కాకలు తీరిందే కానీ చలించలేదు, ఛిన్నాభిన్నం కాలేదు. దేశ చరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహం, ఐక్యభావం, నవ చైతన్యం చైనా దండయాత్ర ఫలితంగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మన ప్రథమ కర్తవ్యం.

ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోను, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమం కూడా ప్రజా ఉద్యమ స్వరూ పం దాల్చవలెనంటే యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. దేశ రక్షణ కార్యక్రమంలో యువకులు ఏం చేయాలో చెప్పాలంటే, ఇంతవరకు యువకులేం చేస్తూ వచ్చారో క్లుప్తంగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒకసారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరంగా తనంత తానే ఉంటుందన్న భావం మన దేశంలో కనీసం పరోక్షంగానైనా ప్రబలిందని అంగీకరించాలి. స్వాతంత్ర్య సముపార్జనం సందర్భంలో అశేష త్యాగాలు చేసి అచంచల దీక్షను ప్రదర్శించిన దేశ సేవకులెందరో రంగం నుంచి రాలిపోవడమో, తప్పుకోవడమో జరిగింది. నేటి యువకుల్లో చాలామంది స్వతం త్ర వాతావరణంలోనే జన్మించినవారు, బుద్ధి తెలిసినవారు. స్వాతంత్ర్య ఫలితాలకై పరస్పరం పోటీలు పడుతున్న సందర్భంలోనే వారి చైతన్యం ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూశారు. కానీ ఎన్నిసార్లు దున్నితే, ఎన్ని నెలలు కష్టపడితే, ఎన్ని వడగండ్లను సహిస్తే, ఎన్ని కొడవళ్ళతో కోస్తే, చివరికి ఎన్ని రోకండ్లతో దంచితే ఆ బియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని వాటి విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా తెలుసుకొని కేవలం మేధాపరంగానే కాక భావనాత్మకంగా నాటి త్యాగపూరిత వాతావరణంలో తాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమ కర్తవ్యమైయున్నది.

## స్ఫూర్తి అనాధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేత



గాజువాక : హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ విశాఖ రిఫైనరీ సి ఐ ఎస్ ఎఫ్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "సన్ రక్షిక" ఫౌండేషన్ డే సందర్భంగా గాజువాక లోని స్ఫూర్తి అనాధాశ్రమం నిర్వహణ కు అవసరమైన నిత్యావసర సరుకులు పండ్లు మాస్క్ లను నిర్వహకులకు అందజేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సన్ రక్షిక సంస్థ అధ్యక్షురాలు జయలక్ష్మి సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరోపకారానికి పెద్దపీట వేయాలన్నారు. సమాజంలో అనాధలను ఆదుకునే బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అనంతరం స్ఫూర్తి అనాధాశ్రమం లోని పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి అనుమతించిన హెచ్ పి సి ఎల్ సి ఐ ఎస్ ఎఫ్ యూనిట్ కమాండర్ వి కె బిస్ట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్ రక్షిక సంస్థ ఉపాధ్యక్షురాలు ఎం. శాంతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఏటికొప్పాక బొమ్మలకు మార్కెట్‌లో

## ఎక్కువ అమ్మకాలు ఉన్న చోట్ల విస్తృత ప్రచారం కల్పించాలి

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహకమిటి చైర్మన్ డా. ఎ.మల్లిఖార్జున**





విశాఖపట్నం : ఏటికొప్పాక బొమ్మలకు సంబంధించి ఏ ఏ దేశాలలో ఎక్కువ గుర్తింపు ఉన్నవో తెలుసుకొని అదే విధంగా మన భారతీయ మార్కెట్‌లో ఎక్కువ అమ్మకాలు ఉన్న చోట్ల విసృత ప్రచారం కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహకమిటి చైర్మన్ డా. ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో డి.ఐ.ఇ.పి.సి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అరకు కాఫీ, ఏటీ కొప్పాక బొమ్మలు, సీ పుడ్స్, మరియు మెరైన్ ఉత్పత్తులు, పార్మా, కాయర్ మొదలైన 5 రకాలను అభివృద్ధి చేసి ఎగుమతులను చేయడానికి తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఉత్పత్తికి సంబంధించి విసృత ప్రచారం కల్పించాలన్నారు. ఏటికొప్పాక బొమ్మల అమ్మకాలకు సంబందించి వాటి ప్రాముఖ్యత, తయారు దారులు చేస్తున్న శ్రమను వీడియోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఒకే తరహా బొమ్మలను కాకుండా వివిధ కళాకృతులను తయారు చేసేందుకు శిక్షణ ఇవ్వాలన్నారు. కాయర్ సమస్యలకు సంబంధించి ప్రభుత్వానికి వ్రాయాలని యూనిట్ల వివరాల డేటాను తయారు చేసి పంపాలన్నారు. అరకు కాఫీ జి.సి.సి. ద్వారా అమ్మకాలు జరుగుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్ లో కూడా అమ్మకాలు జరిగే విధంగా చూడాలన్నారు. డి.ఐ.సి.,జనరల్ మేనేజరు రామలింగరాజు మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ 2015 కు సంబందించి 152 అప్లికేషన్స్ వచ్చాయని, వాటిలో 115 ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఎం .ఎస్.ఎన్.ఇ. ఇన్ సెంటివ్ కు 2010-15 మరియు 2015-20 సంబందించి 63 క్లెయిములకు గాను 50 క్లెయిములను రూ. 3,23,47,230 లకు ఆమోదించడం జరిగిందన్నారు. సులభతర వాణిజ్య విధానం (ఎస్.ఆర్.ఎ.పి)2020-21 సంవత్సరానికి సంబంధించి సర్వే జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలతో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున వర్చువల్ విధానంలో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మన రాష్ట్రం పారిశ్రామికంగా ఎన్నో సంస్కరణలను చేపడుతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వ పరిశ్రమల శాఖ సర్వే నిర్వహిస్తున్నదన్నారు. గత మూడు సంవత్సరాలలో మన రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని, అదే స్థానంలో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జి.వి.ఎం .సి కమిషనర్ జి.సృజన, ఎ.పి.ఐ.ఐ.సి. జెడ్ ఎం.యతిరాజులు, ఐలా, పరిశ్రమల కమిటి మెంబర్లు తదితరులు హాజరయ్యారు.

## అక్రమ లేఅవుట్లు గుర్తించండి

### మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ

మాకవరపాలెం : మండలంలో అనుమతులు లేని లేఅవుట్లను గుర్తించాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. అక్రమ లేఅవుట్లు ఉంటే వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

స్వచ్ఛ సంకల్ప పథకాన్ని గ్రామాల్లో పక్కాగా అమలు చేయాలన్నారు.

ప్రధానంగా పారిశుద్య సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి సీతా మహాలక్ష్మీ పాల్గొన్నారు.



ఎంపీడీవో అరుణశ్రీ

## సమయం (కవి సమయం)

### 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : పంచమి రా.6.26; అశ్విని రా.1.30; వ.రా.9.10 ల 10.53.

**శుక్రవారం 27-08-2021**

**మేషం :** ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

**మిథునం :**మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

**కర్కాటకం :** కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం :** ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య :** నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల :** కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం :** స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు :** చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.


**మకరం :**పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం :** మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

## భక్తి వాఙ్మయంలో భజగోవిందం

### సంకీర్తన



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడుతోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరావతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదించటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పృదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బంన్ధ్), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధపడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచరణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనం దినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.

# సమన్వయకర్తగా ఆచార్య ఎన్.ఏ.డి పాల్ నియామకం




వీసీ ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న ఎన్.ఏ.డి పాల్

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈక్వల్ అపర్చునిటీ సెల్ సమన్వయకర్తగా ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ నియమితులయ్యారు. గురువారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఆచార్య ఎన్.ఏ.డి పాల్ ఉత్తర్వులు స్వీకరించారు. ఆంధ్రవిశ్వ విద్యా లయంలో విద్యను అభ్యశిస్తున్న ఎస్సీ,ఎస్టీ, ఓబిసి, మైనారిటీ విద్యార్థులకు సలహాలు, సూచనలు, సహకారం అందించే దిశగా కేంద్రం పనిచేయాలని సూచించారు. కార్య(క్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నేత ఈశ్వర్‌రావు మృతికి సిజెఎమ్ కాంగ్రెస్ కార్మిక సంఘం తీవ్ర సంతాపం

భీమునిపట్నం : కార్మిక నేత తమ్మిన ఈశ్వర్ రావు మృతికి సి జే ఎం కాంగ్రెస్ కార్మిక సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షులు జె వి కైలాస్ రెడ్డి మాట్లాడుతూ తమ్మిన ఈశ్వరరావు మృతి చెందడం బాధాకరమని అన్నారు ఆయన మంచి వ్యక్తి అని చెప్పారు వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి మాట్లాడుతూ సాటివారికి సాయం చేసే గుణం ఈశ్వర రావు కి ఉందని అన్నారు. ఆయన చనిపోవడం చాలా తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం అని అన్నారు ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిస్సహాయ స్థితి లో ఉన్న స్త్రీలకు మా సలహా కేంద్రం ద్వారా సలహాలు

భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు గ్రామం లో సీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ కుటుంబ సలహా కేంద్రం నుండి వచ్చిన ఫ్యామిలీ కౌన్సిలర్ సత్యవేణి ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా భార్యా భర్త గొడవలు, స్త్రీ వేదింపులకు గురికావడం, నిస్సహాయ స్థితి లో ఉన్న స్త్రీలకు మా సలహా కేంద్రం ద్వారా సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యస్. ఈశ్వర రావు, ఆరోగ్య సిబ్బంది వారు, సచివాలయం మహిళా పోలీసు శశికళ, గ్రామస్థులు మరియు పాల్గొన్నారు.

## చోడవరంలో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి ప్రమాదాలకు చెక్ పెట్టిన పోలీసులు

**- వాహనదారులు హర్షం**



చోడవరంలో రహదారి మరమ్మతు పనులు చేయిపిస్తున్న ఎస్ఐ అట్టాడ విభూషణ రావు

చోడవరం : చోడవరం పట్టణం లోని ప్రధాన రహదారి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహన దారులు తరచూ ప్రమాదాలకు గురయ్యేవారు. సంబంధిత శాఖ అధికారులు రహదారి మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో చోడవరం ఎస్ఐ అట్టాడ విభూషణ రావు చొరవ తీసుకొని రహదారి మరమ్మతు పనులను గురువారం చేపట్టారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులను అభినందించారు. ప్రమాదాలు జరగకుండా వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, రవాణా శాఖ జారీ చేసిన సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ వి.భూషణరావు వాహనదారులను కోరారు.

## వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య డిప్లమా కోర్సుల ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

పెద్దాపురం : వ్యవసాయ, ఉద్యాన మరియు పశు వైద్య డిప్లమా కోర్సుల ప్రవేశాలకు సంయుక్త ఆహ్వానం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు పరిధిలోని వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞానము, వ్యవసాయ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ లకు, డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్న గూడెం పరిధిలోని ఉద్యాన పాలిటెక్నిక్ లకు మరియు వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి పరిధిలోని పశుపోషణ మరియు మత్స్యశాస్త్ర పాలిటెక్నిక్ లకు 2021-22 విద్యా సంవత్సరానికి సంబంధించి సంయుక్తంగా నిర్వహించబడు ప్రవేశముల కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను కోరడం జరిగింది. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో ఈ నెల 19 వ తేదీ నుండి 28 వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ఔత్సాహిక అభ్యర్థులు ప్రవేశ దరఖాస్తు సమర్పణ మరియు ఆన్ లైన్ వెబ్ కౌన్సెలింగ్ తదితర వివరాల కొరకు www.angrau.ac.in వెబ్ సైట్ ను సందర్శించ వలసినదిగా కోరడమైనది.

## జగన్ సర్కార్ గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాని అదాని కంపెనీకి అమ్మడాన్ని ఖండిస్తున్నాం

**- సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి పైడిరాజు**



విశాఖపట్నం : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఇప్పటికే ప్రైవేటు పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో జతకట్టి ప్రైవేటు పాట పాడుతోంది. గంగవరం పోర్టులోని 10.4 శాతం వాటాని రూ.644.78 కోట్లకు అమ్మడమంటే ఆంధ్రప్రదేశ్ ను నాశనం చెయ్యడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాని, అంబానీలకు ఊడిగం చేయటంకాక ఏమనాలి? గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాటాను అదానీ కంపెనీకి ధారాదత్తం చేయడాన్ని సిపిఐ గ్రేటర్ విశాఖ నగర సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ప్రజల సొమ్మును అదానీకి దోచిపెట్టటమేనని సిపిఐ భావిస్తున్నది. ప్రజల ఆస్థిని అదానికి కట్టబెట్టే ఈ దుర్మార్గ చర్యను రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. గంగవరం పోర్టు స్థాపనే పెద్ద అవినీతి కుట్ర. విశాఖపోర్టు, విశాఖ స్టీల్ ప్లాంట్ అభ్యర్ధనను తిరస్కరించి ఆ నాటి ప్రభుత్వం పారిశ్రామిక వేత్త డివిఎస్ఎన్ రాజుకి పోర్టు నిర్మాణాన్ని కట్టబెట్టారు. ప్రభుత్వ భూములను, స్టీల్ ప్లాంట్ భూములను, గంగవరం, దిబ్బపాలెం మత్యకారులను నిర్వాశితులను చేసి కట్టబెట్టారు. గంగవరం పోర్టులోని డివిఎస్ఎన్ రాజు యొక్క వాటాను అదానికి అమ్మటానికి రాష్ట్రప్రభుత్వం అనుమతి యివ్వటం పెద్ద కుట్ర. ఇది చట్ట వ్యతిరేకం. ఎందుకంటే రాష్ట్రప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పడింది. ఇప్పుడు ఏకంగా రాష్ట్రప్రభుత్వం యొక్క 10.4 శాతం వాటాను 644.78 కోట్లకు అదానికి అమ్మటం ప్రజావ్యతిరేకం. తూర్పు తీరంలో ఉన్న అన్ని మేజర్, మైనర్ పోర్టులను అదానికి కట్టబెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ సిపి ప్రభుత్వాలు కలిసి ప్రయత్నం చేస్తున్నాయి.

అందులో భాగమే కృష్ణపట్నం, గంగవరం పోర్టుల ధారాదత్తం. త్వరలో విశాఖ పోర్టును కూడా కబళించటానికి అదానీ గ్రూపు పావులు కదుపుతున్నది. మొత్తం తూర్పుతీర సముద్ర వాణిజ్యంపై అదానీ గ్రూపు గుత్తాధిపత్యం సంపాదిస్తుంది. దీనికి మోడీ-జగన్ ప్రభుత్వాల మోకరిల్లటం ప్రజాద్రోహం. దేశ రక్షణకు ప్రమాదం.

## బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

అచ్యుతాపురం : మండలంలో పూడిమడక గ్రామానికి చెందిన పేర్ల జ్యోత్స్న నాలుగు రోజుల నుండి కనిపించటం లేదని తండ్రి పేర్ల నాగరాజు పిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్ర గురువారం తెలిపారు . ఈ నెల 23 వ తేది ఉదయం నుండి కనిపించటం లేదని తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## అధికారులు చేసిన తప్పులకు శిక్ష నిరుపేదలదా?

### గిరిజనులంటే అధికారులకు అంత చులకనా

అనంతగిరి : భూమి లేని నిరుపేదలకు భూములు ఉన్నట్లు రికార్డులు చూపడంతో పింఛన్ అందడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం లో గుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు స్థానిక విలేకరుల సమావేశం లో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మ కోట పంచాయతీ పరిధిలో బిల్లకోట గ్రామంలో పుల్లబోయిన కొండమ్మఆనే గిరిజన నిరు పేద కుటుంబం ఉంది, అమె వికలాంగురాలు, అమె ఎన్నో సార్లు పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసిన రికార్డు లో భూమి ఉన్నట్లు చూపిస్తుంది ఈమెకు సంబందించిన రెవిన్యూ అధికారులు వి. ఆర్.ఓ ని వివరాలు అడగు గా తాను రెవిన్యూ రికార్డ్ లో ఈమెకు భూమి లేదు అని ప్రభుత్వ వెబ్ లేండ్ లో చూపిస్తుంది ని కాని గ్రామ సచివాలయం వెబ్ సైట్ లో మాత్రం 16ఎకరాలు చూపిస్తుంది అని. వి. ఆర్. ఓ తెలియచేయడం జరిగింది అదే విదంగా వన్నె పురి చిన్నయ్య దొర అనే తాను కుడా వికలాంగుడును అని. పై తెలిపిన విధంగానే గ్రామసచివాలయం వెబ్ లో లేండ్ 11-22సెంట్ల భూమి ఉన్నట్లు చూపిస్తుంద ని సర్పంచ్ అప్పారావు తెలిపారు, ఉంటాను రెవిన్యూ అధికారులదా సచివాలయ సిబ్బంది దా? ఇటువంటి సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి నిరుపేదలకు అధికారులు పెన్షన్లవచ్చే విదంగాసహాయసహకారాలు అందించాలని ఆయన కోరారు.

## భరణికంలో వైయస్ఆర్ పొలంబడి

### ముఖ్య అతిథిగా సర్పంచ్ పెదిశెట్టి పూజశేఖర్



పరవాడ: వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం భరణికం గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పెద్దిశెట్టి పూజ శేఖర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు నారుమడి నుంచి పంట కోసే వరకు 14 వారాల పాటు ప్రతి గురువారం సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో పొలం సందర్శించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రతి గురువారం పొలంబడి కార్యక్రమంలో తీసుకోవలసిన సలహాలు సూచనలు గురించి వివరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం సహాయ సంచాలకులు ఎన్. కోటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ చంద్రావతి, మండల విస్తరణ అధికారి సంజీవ రావు, వ్యవసాయ సహాయకులు జ్యోతి, రైతులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన ఇంటిలిజెన్స్ ఐజి చంద్రశేఖరరావు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివార్ని గురువారం ఇంటిలిజెన్స్ ఐజి చంద్ర శేఖరరావు కుటుంబ సమే తముగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయ నకు దేవస్థానం పిఆర్వో కొండలరావు ఆలయ మర్యాద లతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిం టెండెంట్ బలువు సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ నేరములపై దాడులు 4400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం





పెద్దాపురం : సిఐ జి.వెంకటలక్ష్మి వారికి ప్రొహిబిషన్ ఎక్సైజ్ నేరములపై సమాచారం మేరకు ఎస్ఐ వై.నాగేంద్ర కృష్ణ మరియు సిబ్బందితో కలిసి దాడులు చేయగా పెద్దాపురం మండలము మార్లోవ గ్రామంలో 4400లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం చేసి వాటి నిర్వాహకుడుపై కేసు నమోదు చేయడమైనది. అదే గ్రామంలో 30 లీటర్ల నాటు సారా తో ఒక వ్యక్తిని, పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో 40లీనాటు సారా, మోటార్ సైకిల్తో ఒక వ్యక్తిని అరెస్టు చేసి, మొత్తం 70లీ నాటు సారా, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకోవడమైనది. నిందితులను కోర్టున హాజరు పరిచి రిమాండ్ కు తరిలించడమైనది.

## ఒక వ్యక్తి అనుమానాస్పద మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పరవాడ పోలీసులు




పరవాడ : మండలకేంద్రమై పరవాడ సింహాద్రి హొటల్ సమీపంలో గల వైన్ షాప్ ఎదురుగా ఉన్న నర్సరీ సమీపంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి పరవాడ పోలీసులు అందించిన వివరాల ప్రకారం దేవరాపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన గొర్లి కృష్ణ (39) భార్య, ఇద్దరు పిల్లలుతో ఊటగెడ్డ జంక్షన్ లో నివాసం ఉంటున్నారు.వృత్తి రిత్యా ఈయన ఆటోడ్రైవర్.కాని కరోనా కారణంగా ఆటో మానేసి భద్రాచలంలో కూలి పనులకు వెళ్లాడు. వాళ్ల మేనకోడలకు ఫోన్ చేసి 25 వ తేదీన భద్రాచలం నుంచి వస్తున్నాను నా భార్యకు సమాచారం ఇవ్వండి అని చెప్పగా మృతుని భార్య సూర్యనారాయణమ్మకు సమాచారం ఇచ్చింది. మరుసటి రోజు గురువారం నాడు ఉదయం 9 గంటలకు గొర్లి కృష్ణ సింహాద్రి హొటల్ సమీపంలో శవమై కనిపించాడు. ఈ సంఘటనా స్థలాన్ని పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు పరిశీలించారు. మృతదేహాన్ని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్ధం చేయించి బందువులకు అప్పగించారు.జరిగిన ఈ సంఘటనపై పరవాడ సిఐ ఉమా మహేశ్వరావు అద్వర్యంలో పరవాడ ఏఎస్ ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 60 లీటర్ల నాటుసారా పట్టివేత



కొయ్యూరు : మండలంలో సురేంద్ర పాలెం, కొయ్యూరులో సారా అమ్ముతున్న వారిపై దాడులు నిర్వహించి 60 లీటర్లు సారాను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేశామని కొయ్యూరు దాసరి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సారా విక్రయించినా, తయారు చేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## 5వతరగతిలో ఖాళీసీట్లు భర్తీ చేయుటకు 6,7,8,9 తరగతులకు ఈనెల 31 వరకు అనాథపిల్లలకు దరఖాస్తు చేసుకొనుటకు గడువు

పెద్దాపురం : తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం మండలం సుధా కాలనీ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ఇంగ్లీష్ మీడియం నందు 5వ తరగతి లో మిగిలి వున్న ఖాళీ సీట్లను భర్తీ చేయుటకు మరియు 6,7,8,9 వ తరగతిలో లో మిగిలి ఉన్న సీట్లకు తల్లిదండ్రి లేని అనాథ పిల్లలు ఉంటే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం చివరి తేదీ ఈనెల అనగా 31 -8 - 2021 రోజు వరకు ఉన్నది.

కావున ఎవరైనా ఆసక్తిగల విద్యార్థులు ఉంటే దరఖాస్తులు స్వీకరించి బడుచున్నవి(ఎక్కువ దరఖాస్తులు వచ్చినచో లాటరీ పద్ధతిలో లో తీయబడును.

## ఎయిడ్స్ పై అవగాహన

భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్కీమ్ మరియు సీడ్ మొబైల్ ఐసీటీసీ ఆధ్వర్యంలో తాటితూరు మరియు చిప్పాడ గ్రామాల్లో సీడ్ మొబైల్ ఐసీటీసీ ద్వారా టార్గెట్ పీపుల్ కి హెచ్ఐవి ఎయిడ్స్ టెస్ట్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పిస్తూ అవసరమైన వారిని గుర్తించి 49 మందికి రక్తపరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా కరోనా పై కూడా అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు ఎస్ .ఈశ్వరరావు , లింక్ వర్కర్ ఎం జ్యోతి , హవిషా (ట్రైనీ), ఫ్యామిలీ కౌన్సిలర్ సత్యవేణి, ఎల్‌టి కె.కిషోర్, ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం మెరీబాయి, రామాకుమారి, ఆశ వర్కర్ పుష్ప లత, సచివాలయం సిబ్బంది శశికళ, తులసీ రామ్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



దుర్గ వరప్రసాద్

కొయ్యూరు : కొయ్యూరు మండలం కొయ్యూరు గ్రామానికి చెందిన మోయిరి దుర్గా వరప్రసాద్ ఇంటి నుండి వలస పని అని కర్నూల్ జిల్లాకి వెళ్లాడు. మూడు నెలల నుంచి ఫోన్ అందుబాటులో లేదు. అలాగే గత నెలలో ఇంటికి వస్తున్నాను అని చెప్పి ఇప్పటి వరకు రాలేదు. తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా ఆచూకి తెలిస్తే 9494271054, 9493645548 తెలియజేయాలని సూచించారు.

## జోరుగా వరినాట్లు

మాకవరపాలెం : కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో మేజర్, మైనర్ సర్వా, వరహా నదుల్లో నీటి ప్రవాహం పెరగడంతో గ్రామాల్లో వరినాట్లు జోరందుకున్నాయి. మండలంలో ఏటా ఖరీఫ్‌లో సుమారు 1150 హెక్టార్లలో వరి పంటను పండిస్తారు. ఇప్పటి వరకు చాలా చోట్ల వర్షాభావ పరిస్థితులతో నాట్లు పడలేదు. కొద్ది రోజులుగా వర్షాలు పడుతుండటంతో అన్నదాతలు బిజీగా మారారు.

## రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం పట్టణంలో 20, 21 వార్డులలో క్లీన్ ఆంధ్రప్రదేశ్

### మున్సిపల్ కమిషనర్ సురేంద్ర అధ్యక్షతన క్లీన్ పెద్దాపురం కార్యక్రమం



పెద్దాపురం : రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం పట్టణంలో 20, 21 వార్డులలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కమిషనర్ సురేంద్ర అధ్యక్షతన క్లీన్ పెద్దాపురం కార్యక్రమంమున్సిపల్ కమిషనర్ జే సురేంద్ర అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు క్రింద 20, 21 వార్డు లను ఎంపిక చేసి ఇంటింటా చెత్త సేకరణ కు ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మంగళ వారపు పేటలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసికొని ప్రజారోగ్యం, క్లీన్ ఆంధ్రప్రదేశ్ గా ఉండాలనే సంకల్పంతో ఇంటింటా చెత్త సేకరణ చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్య క్రమంలో ప్రజల భాగ్యస్వామం ఎంతో అవసర మన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటుఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించ వచ్చునన్నారు. మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర మాట్లాడుతూ మార్పు దిశగా ప్రజలు పయనిం చాలని, ప్రజలు తమ ఇంట్లో చెత్త ను పారిశుధ్య కార్మికులకు విదిగా అందజేయాలని కోరారు. స్వచ్ఛ పెద్దాపురం కోసం నూతన మున్సిపల్ కౌన్సిల్ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కార్య క్రమంలో 20 వ వార్డు కౌన్సిలర్ ఒబిలిశెట్టి నూకరత్నం, 21 వవార్డు కౌన్సిలర్ గోకేడ అప్పారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ డీఈ ఆదినారాయణరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు, వార్డు కౌన్సిలర్లు కట్టా రాజబాబు, విరదాసరి నాగేంద్ర, పప్పల దుర్గా రావు, యండ మూరి విజయలక్ష్మి, నీలంశెట్టి అమ్మాజీ, చల్లా బ్రహ్మాజీ, వాసంశెట్టి గంగ, చింతా శ్రీనివాసరావు, బొబ్బిలి హరిబాబు, ఒబిలిశెట్టి గణేష్ తో పాటు వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# 11 కోట్ల స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు నిధులు జాడ ఏది?

**- మరుగుదొడ్లు అవినీతికి పాల్పడిన, పెదబయలు పూర్వపు ఎంపీడీవో వసంతరావు నాయక్ పై సస్పెండ్ చేసి, చేతులు దులుపుకుంటే సరిపోతుందా.**
**- మరుగుదొడ్లు లబ్ధిదారులకు న్యాయం ఎక్కడిది.**
**- పాడేరు సబ్ కలెక్టర్, ఏసీబీ సోషల్ ఆడిట్ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయి విచారణ ఏం తేల్చారు**
**- మిగతా సూత్రధారులు పాత్రధారులు ఏమైనట్లు, ఎక్కడున్నట్లు.**
**-తక్షణమే పెదబయలు పూర్వపు ఎంపిడిఓ వసంతరావు నాయక్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**
**-ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్**







పాడేరు : విశాఖ మన్యం ఆదివాసీ ప్రాంతమైన పెదబయలు మండలంలో 23 గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ భారత్ మిషన్ నందు మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టుటలో 3 కోట్ల 15 లక్షల 7000 రూపాయలు మరుగుదొడ్లు నిర్మాణం చేయకుండా 29 మంది బినామీ కాంట్రాక్టులు పేరుతో ఎటువంటి మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి అగ్రిమెంట్ గాని , ఏం బుక్స్ గాని లేకుండా పైన పేర్కొనబడిన నగదు డ్రా చేసి అవినీతికి అవినీతికి పాల్పడ్డారని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని తే19/ 07 /2019 దీ సంవత్సరం మరుగుదొడ్లు అవినీతి పై అప్పటి పాడేరు పి ఓ సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ , ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్, ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం విదితమే ఫిర్యాదు మేరకు అప్పటి పాడేరు ఐటిడిఏ పిఓ డి కే బాలాజీ ఆదేశాల మేరకు పాడేరు సబ్ కలెక్టర్ డాక్టర్ సలిజమల వెంకటేశ్వర్లు , సోషల్ ఆడిట్ సచివాలయ సిబ్బంది విచారణలో లి11 కోట్లు అవినీతి జరిగిందని నిర్ధారించి ఉన్నత అధికారు లకు రిపోర్ట్ పంపించి, మరియు గ్రామస్థాయిలో ఏసీబీ విచారణ జరిపి రికార్డులు సిజ్ చేసి, ఎంపీడీవో వసంతరావు నాయక్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపు కున్నారు తప్ప ఈరోజుకి లబ్ధిదారులు ఎటువంటి న్యాయం జరగలేదని, ఇంతకీ ఈ ప్రభుత్వం అధికారులు ఎవరు పక్షాన పనిచేస్తున్నారో దీన్ని బట్టే ఆదివాసి సమాజం అర్థం చేసుకోవాల్సి వస్తుందని మరుగుదొడ్ల అవినీతి జరిగి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా నేటి వరకు లబ్ధిదారులకు న్యాయం జరగక పోవడం చాలా దుర్మార్గమని అధికారులకు సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరైన పద్ధతి కాదని లబ్ధిదారులు పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తక్షణమే లబ్ధిదారులకు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని అవినీతికి పాల్పడిన పూర్వపు ఎంపిడిఓ వసంతరావు నాయక్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

## టీడీపీ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 111వ జయంతి



భీమునిపట్నం : భీమిలి టిడిపి డివిజన్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా 111వ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మదర్ తెరిసా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా పేదల పాలిట పెన్నిధి ఆదర్శ మూర్తి అని భారతదేశం పౌరసత్వం పొంది మురికివాడల్లో ఉన్న పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో మిషనరీస్ అఫ్ ఛారిటీ స్థాపించారని తెలిపారు. మానవ సేవకు గాను ఆమెకు 1979లో నోబెల్ శాంతి పురస్కారం అదేవిధంగా 1980లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నను పొందినట్లు చెప్పారు.

మదర్ తెరిసా మిషనరీ ఆఫ్ చారిటీ ద్వారా విస్తృతమై 123 దేశా లలో 610 సంఘాలను స్థాపించారని తెలిపారు.

ఆమె సేవా గుణమును ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ సిహెచ్ రమణ నాయకులు నాగరాజు రెంటపల్లి యోగేశ్వరరావు సంజీవ్ కుమార్ పోలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన



ఆచార్య హేమచంద్రా రెడ్డిని సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి



అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తున్న హేమచంద్రా రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి గురువారం సందర్శించారు. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూ ప్రగతిని ఉన్నత విద్యా మండలి చైర్మన్‌కు వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. ఏయూ ఇతర విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలుస్తూ, అభివృద్ధి సాధిస్తోందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రశంసించారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ఆచార్య హేమచంద్రా రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య హేమచంద్రారెడ్డి వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఏయూలో నూతనంగా నిర్మిస్తున్న జెనిటిక్, ఫుడ్, ఫార్మ ల్యాబ్‌ల సముదాయాన్ని, కంప్యూటర్ సైన్స్ సముదాయాన్ని ఆయన పరిశీలించారు. పనుల ప్రగతిని అభివృద్ధి చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వీసీ స్వయంగా వీటి ప్రాధాన్యత, ఆవశ్యకతలను వివరించారు.

## 2వ తేదీన సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానం తాలూకా హుండీల లెక్కింపును దేవస్థానం సిబ్బంది తో మాస్కులు, గ్లౌజులు, శాని టైజర్స్ ను విని యోగించి బౌధిక దూరం పాటిస్తూ ది.02-09-2021వ తేదీన ఉదయం గం.7-30 ని.లకు తెరచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణా ధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయడమైనది.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వరంగం అమ్మకం ఆపాలి

### ఆగస్టు 29, 30 తేదీలలో మానవహారాలకు దళిత సంఘాల జెఏసి మద్దతు

విశాఖపట్నం : స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా ఈ నెల 29న అగనంపూడి నుండి బిహెచ్ఇఎల్ వరకు జరిగే మానవహారం, స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థల అమ్మకానికి వ్యతిరేకంగా ఈ నెల 30న ఆర్‌టిసి కాంప్లెక్స్ మరియు జిల్లాలోని అన్ని పారిశ్రామిక వాడలు, కార్మిక పని ప్రదేశాలు, నివాస ప్రాంతాల్లో జరిగే మానవహారాల్లో విశాఖ కార్మికులు, ప్రజలు వేలాదిగా పాల్గొనాలని దళిత సంఘాల జెఎసి పిలుపునిచ్చింది.

దళిత సంఘాల జెఎసిఅధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు, జె.వి. ప్రభకరరావు, ఆర్.పి. రాజు ప్రకటన విడుదల చేస్తూ 29,30 న జరిగే అఖిలపక్ష ప్రజా సంఘాల మానవహారానికి పూర్తి మద్దతు తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజల సంపదన్కైన స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్‌లకు కట్టబెట్టడం ప్రజాద్రోహచర్యని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల అమ్మకానికి వ్యతిరేకంగా గత 7నెలలుగా పెద్దఎత్తున ఉద్యమం జరుగుతున్న మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల అమ్మే ప్రక్రియను వేగవంతము చేయడం పరమ దుర్మార్గం అన్నారు. దేశప్రజల ప్రయోజనాలకన్నా కొద్దిమంది కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం ప్రజలను వంచించడమే అన్నారు. టాటా, లక్ష్మీమిట్టల్ వంటి స్వదేశీ ప్రయివేటు స్టీల్‌సంస్థలకు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను అమ్ముతాము అంటే ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. స్వదేశీ అయిన విదేశీ అయిన ప్రైవేట్ అంటేనే ప్రజల సంపదను లూటీ చేయడం, కార్మిక హక్కులను, ఉపాధిని హరించడమేనన్నది ప్రజలు, కార్మికులు గ్రహించారన్నారు. ఇప్పటికైన మోడీ ప్రభుత్వం కపట నాటకాలు కట్టిపెట్టి స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో మోడీ ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఎస్.సి, ఎస్.టి,బి.సిల రిజర్వేషన్లు సామాజిక భద్రత లేకుండా బిజెపి దేశంలో కుట్రపన్నుతున్నదన్నారు. విభజన హామీలు ఒక్కటి కూడా ఆంధ్రరాష్ట్రానికి నేరవేర్చకుండా పూర్వకాలంలో సంపాందించుకున్న జాతీయ సంపదను ఈ రోజు బిజెపి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తుతుంది అంటే బిజెపికి దేశభక్తి ఎంత వున్నదో అర్థం అవుతుందన్నారు. జాతీయ సంస్థలను, జాతీయ సంపదను ఎదో కొద్దిమంది చేతుల్లో పెట్టి దేశాన్ని నాశనం చేస్తుంది అన్నారు. రైతుల పోరాటాన్ని లెక్క చేయటం లేదు. కార్మికుల పోరాటాన్ని ఖాతరు చేయటం లేదు. ప్రజల ఆకాంక్షలను కూడా లెక్కచేయటం లేదు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పు, బియ్యం, ఉప్పు, నూనె నిత్యావసర వస్తువులు కూడా ఆకాశాన్ని అంట్టే విధానంగా ధరలు పెంచుతున్నారు. కరోనా కాలంలో కొత్త ఫ్యాక్టరీలు పెట్టి నిరుద్యోగాలకు ఉపాధి కల్పించి దేశ సంపదను పెంచడం పోయి ఉన్న సంపదను బడా పెట్టుబడి దారులకు దారాదత్తం చేస్తుంది. ఇది బిజెపి పరిపాలన తీర్పు. కావున దళిత గిరిజనలు, బిసి, బడుగు బలహీన వర్గాలు బిజెపి పాలనలో నష్టపోయారు. అందుకే అందరం ఐక్యమత్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగు పోరాటాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో బొడ్డు కళ్యాణరావు, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు జె.వి. ప్రభాకరరావు, బిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.పి. రాజు, కెవిపిఎస్ నగర కార్యదర్శి పతివాడ రాంబాబు, దళిత సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధర్ ధెరిస్సా 111వ జయంతి వేడుకలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా అన్నవరం స్థానిక పంచాయతీ మినీ పార్క్ నందు మాతృమూర్తి నోబెల్ పీస్ అవార్డు గ్రహిత మధర్ తెరెస్సా 111వ జయంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె భారతదేశానికి చేసిన ఎనలేని సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు కాకినాడ పార్లమెంట్ కార్యదర్శి సరమర్ల. మధుబాబు మాట్లాడుతూ భారతదేశనికి మధర్ ధెరిస్సా ఆమె జీవితాన్ని త్యాగం చేసి లెప్రసీ మరియు క్షయ వ్యాధి గ్రస్థులకు అమె ఎనలేని సేవలను అందించి భారతదేశానికి ఆమె జీవితాన్ని త్యాగం చేసి ప్రపంచానికే ఆదర్శ మధర్ అయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బండారు. సురేష్, కడుపుకట్ల. కృష్ణ,రాయిశ్రీనివాస్, చింతాడ అర్జున్, సిద్దా బాబురావు పాల్గొన్నారు.

## హరిహర సదన్ కాటేజీ కి రూ.5,00,000/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న హరిహర సదన్ కాటేజీ రూమ్ నెం:110 కి గుంటూరు కు చెందిన సాంబశివరావు రూ.5,00,000/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు అందజేశారు.ఈ సందర్భంగా ఈవో త్రినాధరావు దాతలను అభినందించారు.

## అప్పన్న నిత్యాన్న దానానికి 1లక్ష విరాళం



సింహాచలం : విశాఖపట్నం ఎన్ఏఈ కొత్తరోడ్డుకు చెందిన గనివాడ సత్య ప్రసాదరావు శ్రీస్వామివారి నిత్య అన్నదానానికి లక్షా ఒక్క రూపాయి విరాళమిచ్చారు. తన కుమారుడు ఉదయ చైతన్య పెళ్లి రోజైన ఆగస్టు 26వ తేదీన స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదానం చేయాలని కోరారు. వారికి వారి కుటుంబానికి స్వామివారు చల్లగా చూడాలంటూ దర్శన భాగ్యం వేద ఆశీర్వాదం అందించారు అధికారులు.

# మైగ్రేన్‌కు చెక్ పెట్టండిలా

మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు. ఇప్పుడు అటువంటి మైగ్రేన్ తలనొప్పికి విరుగుడుగా ఆకుప చ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటిని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యు లు చెబుతున్నారు.చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి.వీటన్నింటినీ ఆ వచ్చి న డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లు తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నెట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగి పోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు.

నేటి ఆధునిక యాంత్రిక జీవనంలో ఒత్తిడికి లోనయ్యేది ఎక్కు వగా ఆడవారేనని సర్వేలు చెబుతున్నాయి. మగవారు కేవలం సంపాదించడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ఇం ట్లో చిన్నచిన్న విషయాలన్నింటినీ ఆడవారే దగ్గరుండి మరీ చూసు కోవాల్సివస్తోంది. ఉదయం లేచిన దగ్గరనుంచి పాలబిల్లు, కరెంట్ బిల్లు, ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడం, అవసరం అనుకుంటే బ్యాంకులకు వెళ్లి గోల్డ్ లోన్ తీసుకురావడం వంటి పనులతో పాటు రొటీన్‌గా తెచ్చే కూరగాయలు, ఇంటి సరుకులు ఇవన్నీ ప్లాన్ చేసుకుని తీసుకురావడంలో మహిళలు ప్రధానపాత్ర వహి స్తున్నారు.

మగవారు కేవలం ఒక పదివేలు లేకపోతే 12 వేలు సింపుల్‌గా తమ భార్యల చేతుల్లో పోసేసి చేతులు దులుపు కుం టున్నారు. మళ్లీ ఆ డబ్బులతోనే చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి వీటన్నింటినీ ఆ వచ్చిన డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. మళ్లీ మధ్యలో డబ్బుకోసం చెయ్యిచాచాల్సివస్తే భర్తలు నీకిచ్చిన డబ్బుకు లెక్కచెప్పమంటూ దబాయిస్తుంటారు. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లూ తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నె ట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్య లు చెబుతున్నారు.

ఇప్పుడుఅటువంటి మగ్రేన్‌తలనొప్పికి విరుగు డుగా ఆకుపచ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటి ని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యులు చెబు తున్నారు. మైగ్రేన్ ఉన్నవారు తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నపుడు గ్రీన్ యాపిల్ వాసన పీల్చితే ఉపశమనం లభిస్తుంద ని చికాగోలో జరిపిన పరిశోధనలో తేలింది. మైగ్రేన్ వచ్చినప్పుడు టాబ్లెట్‌కు బదులు గ్రీన్ యాపిల్ వాసన పీల్చిచూడండి తేడా మీకే తెలుస్తుందని నిపుణులంటున్నారు. పెయిన్ కిల్లర్స్‌కు ఇది మంచి ప్రత్యామ్నాయం.

వాసన పడనివారు పీల్చినప్పటికీ ఎటువంటి దుష్ఫలితాలూ ఉండవంటున్నారు.

యాపిల్‌ను జ్యూస్, స్నాక్స్ రూ పంలో తీసుకున్న వారు రిలాక్స్‌డ్ గా , సంతోషంగా ఉంటున్నార ని సర్వేలు చెబుతున్నాయి. సాధారణంగా మన దేశంలో ఎక్కు వగా సిమ్లా యాపిల్స్ ఎక్కువ వాడకంలో ఉంటాయి.

## పూలు సువాసనలకే కాదు...
# ఆరోగ్యాన్నీ ఇస్తాయి



పూలు కళ్లకు అందంగా కనిపిస్తాయి. పూలను చూస్తుంటే ఏదో తెలియని ఆనందం, ప్రశాంతత కలుగుతుంది. ఒక్కొక్క పూవుది ఒక్కో సువాసన. పూల రంగు, సువాసనల ప్రభావం మనిషి మీద ఉంటుంది. ఈ పూల రేకులతో, మొక్కలలోని హార్మోన్లు ఉంటాయి. ఇవి మనిషికి మేలు చేసేవి. అందుకే ఔషధాల తయారీలో పూలను వాడుతారు. గులాబీ పూలు మనిషి మూడ్‌ను మారుస్తాయి. ఎంతో విచారంలో ఉన్న వారికి గులాబీలు అందించినట్లయితే వారి మనసులో ఆనందం మొదలవుతుంది. గులాబీల నుండి తీసిన రసాయనాలు మానవ కాలేయం, పిత్తాశయాల పనితీరును మెరుగుపరుస్తాయి.

మేరీగోల్డ్ పూలు యాంటీసెప్టిక్‌గా పనిచేస్తాయి. గాయాలకు రాసే ఆయింట్‌మెంట్లలో ఈ పూలు ఉపయోగిస్తారు. చమేలీ పుష్పాలు పేగు పనితీరును ఎంతగానో మెరుగుపరుస్తాయి. రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. కడుపునొప్పి, నోటిలో నంజు పొక్కు నుండి ఉపశమనం కలిగిస్తుంది. డాంజిలియన్ పూలు రక్తలేమి, కామెర్ల చికిత్సలో వాడుతున్నారు.

## అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో తెలుసా!

మొక్కల్లో అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో ఎంతమందికి తెలుసు? వాటర్ హయసింత్ అనే నీటిమొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఇది దక్షిణ అమెరికా ప్రాంతానికి చెందినదైనా ఇంచుమించు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. దీనికి గంట ఆకారంలో ఉండే పువ్వులు పూస్తాయి. అందుకే మొదట్లో దీనిని ఇతర ప్రాంతాల వారు కూడా పెంచడానికి ఇష్టపడ్డారని భావిస్తున్నారు. ఈ మొక్కలు చాలా త్వరగా పెరగడంవల్ల వీటి సంఖ్య రెండు వారాల్లోనే రెట్టింపవుతుంది. సరస్సులో వీటి పెరుగుదల పడవ ప్రయాణాలకి, చేపలు పట్టడానికి అడ్డంకిగా మారుతుంది. ఈ మొక్కల వల్ల దోమలకు మంచి నివాసం దొరికి వాటి సంఖ్యతోపాటు వ్యాధులు కూడా పెరుగుతాయి. అందువల్ల వీటిని కలుపు మొక్కలుగా భావించి వీటి నిర్మూలనకి ప్రయత్నిస్తుంటారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ పైలట్లు ఈ మొక్కలతో నిండి ఉన్న చెరువులను పొలాలుగా భావించేవారట. దానితో యుద్ధ విమానాలను అక్కడ దించడానికి ప్రయత్నించడంతో అవి కూలిపోయేవట. అందుకే వాటిని జపాన్ జబారా అంటారు.



## సాధారణ శ్వాసకు ప్రాణాయామానికి తేడా ఏంటి..?

ప్రాణాయామానికి సాధారణ శ్వాసకు తేడాలున్నాయి. సాధారణ శ్వాసలో తక్కువ మోతాదులో ఆక్సిజన్ తీసుకుని, తక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదలడం జరుగుతుంది. అదే ప్రాణాయామం విషయానికి వస్తే ఎక్కువ మోతాదులో ఆక్సిజన్ పీల్చుకుని ఎక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదులుతాం. సాధారణ శ్వాసక్రియలో శ్వాస తీసుకోవడం వేగంగా జరుగుతుంది. నిమిషానికి పన్నెండు నుంచి పదిహేను వరకూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి. అదే ప్రాణాయామంలో శ్వాసక్రియ నిదానంగా జరుగుతుంది. నిమిషానికి ఐదు నుంచి 8 ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి.సాధారణ శ్వాసపై మనకు అదుపు ఉండదు. అది అప్రయత్నంగా జరిగిపోతూ ఉంటుంది. అయితే ప్రాణాయామంలో శ్వాస మీద ప్రత్యేక ధ్యాస ఉంటుంది. ప్రతి మార్పును గమనిస్తూ ఉంటాం. సాధారణ శ్వాస తీసుకునేందుకు ఎటువంటి నిబంధనలు ఉండవు. అదే ప్రాణాయామం చేయడానికి పూరక, కుంభక, రేచక, శూన్యక నియమాలను పాటించడం జరుగుతుంది. సాధారణ శ్వాసలో చింతలూ, చికాకులూ మనల్ని వదిలిపెట్టవు. అదే ప్రాణాయామం విషయానికి వచ్చేసరికి మనలో ఆందోళనలు తగ్గుతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. శరీరక, మానసిక సమస్యలు క్రమంగా దూరమవుతాయి.

## వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

అమ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మమ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా. మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

## చర్మం ముడుతలను తగ్గించే 'ఖర్బూజా పండు'

○ పావుకప్పు ఖర్బూజా పండు గుజ్జులో రెండు టీస్పూన్ల పాలను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని శుభ్రం చేసుకుంటే చర్మంపైన ముడుతలను తగ్గిస్తుంది. అంతేకాకుండా చర్మం కూడా మృదువుగా తయారవుతుంది.

○ ఖర్బూజా గింజలను ఎండబెట్టి, గింజలపై పొట్టు తీసివేసి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. తరువాత మెల్లిగా మర్దనా చేసుకున్నట్లయితే చక్కటి స్క్రబ్‌లాగా పనిచేసి స్వేదగ్రంథులను తెరచుకునేలా చేస్తుంది. దాంతో చర్మం చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా మెరిసిపో తుంది.

○ ఖర్బూజా పండు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ పండును క్రమం తప్ప కుండా తీసుకున్నట్లయితే ఎసిడిటీ, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గటంవల్ల వచ్చే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను కూడా దూరమవు తాయి. ఈ పండు తొక్కను కషాయంలాగా కాచి కొబ్బరినీటితో కలిపి తీసుకుంటే మూత్ర సంబంధ వ్యాధులు తగ్గుముఖం పడతాయి.




# అందమే ఆరోగ్యం



ఆనందంగా ఉన్న వారు. ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ శక్తి వంతంగా ఉంటారు. సమాజంలో అందరితో కలిసిమెలసి ఉంటారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితిలోనైనా సంతోషంగా ఉండేవారు సమస్యలను సమర్థతతో ఎదుర్కొంటారు. మనం ఎప్పుడూ సంతోషంగా జీవించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి.వాటిని పాటించి నట్లైతే ఆరోగ్యాన్ని పెంపొందించుకుని ఆరోగ్యంగా జీవించవచ్చు

జీవితంలో ఆనందకరమైన సంఘటనలు జరిగినా అలాంటి సందర్భాల్లో పాలుపంచుకున్నా ఎంతో హాయిగా ఉన్నట్టు మనసు ఉరకలు వేస్తున్న ట్టు ఉంటుంది. తక్కువ ఆనందంగా ఉండే వారికంటే ఎక్కువ సంతోషంగా ఉన్నవారే ఆరోగ్యంగా ఉంటారు.జీవితాన్ని హాయిగా ఆనందంగా అనుభవించగలరు. సంతోషంగా ఉండడం వల్ల వారి యొక్క లక్ష్యాలను మరింత శక్తి సామర్థ్యంతో సాధించుకోగలరు. లక్ష్యసాధనలకు చక్కటి మార్గాలను అనుసరిస్తారు.ఆనందమే ఆరోగ్యానికి మారుపేరు అని నిపుణులు తెలుపుతున్నారు.

మీరు ఇతరుల కంటే ఐదు సంవత్సరాల నుండి తొమ్మిది సంవత్సరాలు ఎక్కువగా బతుకుతారు. ఎందుకంటే వీరు అంత ఆరోగ్యంగా ఉంటారు. త్వరగా జబ్బుపడే అవకాశం ఉండదు. రోగనిరోధకశక్తి వ్యవస్థలు ఆరోగ్యంగా ఉంటాయి.ఎటువంటి ఇన్‌ఫెక్షన్‌కైనా తట్టుకునే శక్తి సొంతం చేసుకుంటారు.ఎప్పుడూ అన్ని వేళలా సంతోషంగా ఉండేవారి శరీరంలో ఎండార్ఫిన్స్ బాగా విడుదలై సంతోషాన్ని ఉద్దీపనం చేస్తాయి. దాని ద్వారా ఆరోగ్యం వృద్ధి చెందుతుంది.సంతోషంగా ఉంటే ఎండార్ఫిన్ అధికంగా విడుదలై ఉత్తేజవంతమైన జీవితాన్ని గడపగలుగుతారని నిపుణులు చెబుతున్నారు.

ఆనందంగా ఉండడం వలన ఒత్తిడి తగ్గుతుంది, ఆరోగ్యం అధికమవుతుంది. ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం పెరుగుతాయి. మార్పును త్వరగా స్వీకరిస్తారు. అలసట తగ్గుతుంది. క్లిష్ట సమయాలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది.ప్రేరణ శక్తి అధికమౌవుతుంది. గాఢ నిద్ర పడుతుంది.

సంతోషానికై. అధిక సంతోషం మెరుగైన ఆరోగ్యం కోసం ఎండార్ఫిన్స్ విడుదలను పెంచడం, నియంత్రించడానికి ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. జీవితంలో మనకు ఆనందాన్ని, హాస్యాన్ని కలిగించి హాయిగా నవ్వించి ఉత్తేజపరచగల కొన్ని అంశాలను మనం ఎంచుకోవాలి.మీకు ఇష్టమైన జాబితా ఒకటి రాసుకోండి . అది స్నేహితులతో కలిసి పార్కులకు వెళ్ళాలని దేవాలయాలకు వెళ్ళాలని సినిమాలకు వెళ్ళాలని లేదా ఇంట్లో కూర్చుని స్నేహితుల తో ఆటలాడుకోవాలని, చిన్నప్పుడు జరిగిన చిలిపిపనులు అప్పటి జ్ఞాపకాలను. నెమరు వేసుకుంటూ కబు ర్లు చెప్పుకోవాలని, వారితో కలిసి భోజనం చేస్తూ గడపాలని. ఇలా పలురకాలుగా అనుకుంటారు.ఇలా ఎవరికి ఇష్టమె%న వాటిని వారు ఎంచుకోవచ్చు.

ప్రదేశాల జాబితా... మీరు ముందుగా ఒక పేపరు తీసుకుని మీరు చూడాలనుకున్న స్థలాలు ప్రదేశాలు పర్వతాలు ఎమైనా కావచ్చు. వాటిని ఒక జాబితాగా ఏర్పాటు చేసుకోండి. మీకు సంతోషాన్ని కలిగించే స్థలా లు, మీరు చూడాలనుకున్నవి, చూసినవి, ఇంతవరకూ చూడనివి గుర్తించాలి.

మీరు చూడాలనుకున్నవి నగరం లేదా సము ద్రం, నది, సరస్సు, పుణ్యక్షేత్రాలు, లేదా ప్రసిద్ధిచెందిన కార్యాలయాలు విశ్రాంతి కార్యాలయాలు, మీరు చిన్నప్పు డు పెరిగిన ప్రదేశం, మీకు ఎంతో ఇష్టమైన పంటపొలా లు ఇలా మీకు మరేవైనా గానీ సంతోషాన్ని కలిగించేవి కావాలి.

మధుర జ్ఞాపకాలు...మరిచిపోలేని మీ మధురమైన అనుభవాలు, స్కూల్లో చదువుతున్నరోజుల్లో మీరు చేసిన అల్లరిపనులు తోటి స్నేహితులతో కలిసి క్లాస్‌కి వెళ్లకుండా మామిడ తోటకు వెళ్ళి తోటమాలికి తెలియకుండా కాయలు కోయడం, ఆ తోటలో ఆటలాడుకోవడం, డిగ్రీ పూర్తిచేసిన కాలేజీ రోజుల్లో స్నేహితులతో కలిసి సినిమాల కు వెళ్ళడం, ప్రేమలో పడడం, మీ స్నేహితులు గానీ మీకు ఇష్ట మైన టీచ ర్‌గానీ మీ తల్లిదండ్రు లుగానీ మీ కోసం ఏవైనా బహుమతు లు కొనిచ్చినప్పుడు మీకు ఆనందం కలిగిన అనుభవాన్ని...ఇలా గుర్తుకుతెచ్చుకొని సరదాగా మాట్లాడుకోవచ్చు. ఇష్టమైన వారు ఇచ్చిన బహుమతులను వారికి గుర్తుగా వాటిని జాగ్రత్తగా దాచుకోవడం అవి చూసినప్పుడు ఆనందాన్ని సైతం పొందవచ్చు.

నచ్చిన పనులు... మీకు నచ్చిన చెట్లు, పుష్పం వాటినుంచి వచ్చే సువాసన సుగంధ ద్రవ్య పరిమళం, వర్షం పడుతున్నప్పుడు వచ్చే వాసన, పండ్లరుచి చాక్లెట్ రుచి, లేదా వైన్, సూర్యాస్తమయం రంగు, నీలి ఆకాశంలో ఎగురుతున్న పక్షులు, అప్పుడే విరబూసిన పండు వెన్నెలలో కూర్చోవడం, సాయంత్రం వేళ చల్లగా వీచే గాలిలో పచ్చని చెట్ల మధ్య ఉయ్యాల ఊగడం, మంచి దుస్తుల రంగులు ఇలా ఏవైనా కావచ్చు. పక్షుల కిలకిలారావాలు, మనం పెంచుకున్న చిలకమ్మ పలుకులు, మీ ఇంట్లో మీతో ఉండే పెంపుడు జం తువులు, మీ చుట్టూ తిరుగుతూ మీపట్ల ఎంతో ప్రేమతో ఉన్న నేస్తాలు, సముద్ర ఘోష, లేదా ఇష్టమైన రాక్ సంగీతం, సంప్రదాయ సంగీతం ఏదైనా కావచ్చు. మీ మనసుకు సంతోషాన్ని, హాయిని గొలిపే అనుభూతిఅంశాల జాబితాను మీరు సిద్ధం చేసుకోండి.

మీకు కావల్సిన ఎండార్ఫిన్స్, ఆనం దం కలిగించే హార్మోన్లు వీటివల్ల విడుదలవుతాయి.ఇంకా మీకు ఆనందాన్ని కలిగించే అంశాలు ఉన్నా కూడా చేర్చుకోవచ్చు. ప్రతి రోజూ మీరు నిర్వహించదగిన కార్యక్రమాలు, మీ ఇంట్లో లేదా ఎక్కడె%నా మీకు నచ్చిన బొమ్మలు,మీకు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మీ పెదాలపై చిరునవ్వు చిందించి, హృదయం పులకింపచేసే సంఘటనలు, మీకు నచ్చిన సంగీతం వినాలన్న పాటలు పాడలంటే వెంటనే పాడేయండి... కథలు, కవిత్వాలు, పుస్తకాలు చదవాలంటే చదవండి. వాటిని ఎట్టి పరిస్థితిలో ఆపకండి. ఎందుకంటే మీకు నచ్చిన, ఇష్టమైన కార్యక్రమాలు ఏవి చేసినా మీలో ఎండార్ఫిన్స్ విడుదలై అవి సంతో షాన్ని అధికం చేస్తాయి.

ఇలా ఆచరించండి...అప్పుడప్పుడూ చేయదగిన, చేయాలనుకునే జాబితాలో వాటిని అచరించడానికి అవకాశం కల్పించుకోవాలి. సెలవు రోజులలో పిల్లలతో కలిసి ఎక్కడికైనా వెళ్ళడం. నచ్చిన ప్రదేశాలు పర్వతాలు ఎక్కడం, సంస్కృతిక కార్యక్రమాలు చూడండి. దూరంగా ఉన్న స్నేహితులను కలవడం.వారానికి ఒకసారి బయట కి వెళ్ళి మీకు ఇష్టమైన వాటిని తినడం మీ ఇంట్లో వాళ్ళకు తీసుకొచ్చి ఇవ్వడం, మొక్కలు పెంచడం, అలా ఆరుబయట తిరగడంలాంటివి చేయాలి.ఏమీ చేయకపోవడం కన్నా అప్పుడప్పుడు ఆచరించడం మంచిదే కదా! మనకు నచ్చిన ప్రదేశానికి వెళ్ళినప్పుడు అక్కడి నుండి కొన్ని వస్తువులను తీసుకొస్తూంటాం కదా! వాటిని మీరు ఇళ్ళల్లో దాచుకోవడం లేదా అలంకరిం చుకోవడం చేస్తుంటాము.

రంగు, రుచి, వాసన దృశ్యం, స్పర్శ లాంటి అంతర్భాగాల అమరిక నేరుగా ఎండార్ఫిన్స్ విడుదలను నియంత్రించే మెదడులోని కేంద్రాన్ని తాకుతాయి. అంటే రంగులు సైతం ప్రభావం చూపుతాయి.

# నడుము నొప్పి అపోహలు

మనలో చాలామంది ఎప్పుడో ఒకప్పుడు నడుము నొప్పి బాధను అనుభవించినవారే. ప్రతి 10 మందిలో కనీసం 8 మంది ఏదో సమయంలో దీని బారినపడుతున్నట్టు అంచనా. ఈ నడుము నొప్పిపై అపోహలూ ఎక్కువే. వ్యాయామం చేస్తేనో, బరువులు ఎత్తితేనో నడుము నొప్పి వస్తుందని ఎంతోమంది అనుకుంటూ ఉంటారు. ఇది వస్తే పూర్తిగా మంచంపై విశ్రాంతి తీసుకోవాల్సిందేనని భావిస్తుంటారు. అసలు ఇలాంటి అపోహల్లో నిజమెంతో తెలుసుకుందామా...

**ఎప్పుడూ నిటారుగానే కూచోవాలి:**

ముందుకు వంగి కూచోవటం వల్ల వెన్నెముకకు హాని కలుగుతుందన్నది నిజమే. కానీ పూర్తి నిటారుగా, చాలాసేపు అలాగే కూచున్నా వెన్నెముక త్వరగా అలసిపోతుంది. కాబట్టి ఎక్కువ సమయం కూచోవాల్సి వస్తే.. కుర్చీ వెనక భాగానికి వెన్ను ఆనించి, కొద్దిగా ముందుకు వంగి కూచోవాలి. కాళ్లు నేలను తాకుతుండేలా చూసుకోవాలి. ఎప్పుడూ కూచునే ఉండకుండా.. గంటకోసారి లేచి కాస్త అటూఇటూ నడవటం.. ఫోనులో మాట్లాడటం వంటి పనులను నిలబడే చేస్తుండటం మంచిది.

**మరీ బరువైన వస్తువులను ఎత్తరాదు:**

ఎవరికైనా శక్తికి మించిన బరువులను ఎత్తటం శ్రేయస్కరం కాదు. అయితే నడుమునొప్పి విషయంలో ఎంత బరువు ఎత్తుతున్నామన్న దానికన్నా ఎలా పైకి లేపుతున్నామన్నదే కీలకం. ఆయా వస్తువులను దూరం నుంచి వంగి ఎత్తటం కాకుండా.. వాటికి దగ్గరగా వచ్చి మోకాళ్ల మీద కూర్చుని పైకెత్తాలి. వెన్ను నిటారుగా ఉండేలా, శరీరం బరువు కాళ్లపై సమంగా పడేలా చూసుకోవాలి. ఈ సమయంలో శరీరం పక్కలకు తిరిగినా, వంగినా వెన్నెముకను దెబ్బతీస్తుంది.

**పూర్తి విశ్రాంతి తీసుకోవటమే మంచి చికిత్స :**

చిన్న చిన్న గాయాలు, బెణుకుల వంటి కారణంగా హఠాత్తుగా నొప్పి వస్తే విశ్రాంతి తీసుకోవటం మంచిదే. అయితే పూర్తిగా మంచం మీదే పడుకోవాలనేది మాత్రం అపోహ. ఒకట్రెండు రోజులు కదలకుండా పూర్తిగా మంచం మీదే ఉండిపోతే నడుము నొప్పి మరింత ఎక్కువ అవుతుంది.

**గాయాల వల్లనే నొప్పి కలుగుతుంది :**

ఒక్క గాయాలే కాదు.. వయసుతో పాటు వచ్చే వెన్నుపూసల అరుగుదల, రకరకాల కండరాల సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు, జన్యుపరమైన కారణాల వంటివి కూడా నడుము నొప్పికి కారణమవుతాయి.

**బక్క పలుచని వారికి నొప్పి రాదు :**

బరువు ఎక్కువ ఉన్న వారికి నడుమునొప్పి బాధలు ఎక్కువన్న మాట నిజమేగానీ అలాగని బక్కగా ఉండే వారికి నడుము నొప్పి రాదనుకోవటానికి లేదు. నడుము నొప్పి ఎవరికైనా రావొచ్చు. నిజానికి ఆహారం సరిగా తీసుకోకుండా చాలా సన్నగా ఉండేవారికి ఎముక క్షీణత ముప్పు ఎక్కువే. ఇలాంటి వారికి నొప్పులే కాదు, వెన్నెముక విరిగే ప్రమాదమూ ఉంటుంది.

**వ్యాయామం వెన్నెముకకు హాని చేస్తుంది :**

ఇది చాలా పెద్ద అపోహ. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే వెన్నునొప్పి రాకుండా నివారించుకునే వీలుంది. తీవ్ర గాయాల కారణంగా వెన్నునొప్పితో బాధపడుతున్నవారికి వెద్యులు ప్రత్యేక వ్యాయామాలు సూచిస్తారు. ఇక నొప్పి తగ్గిన తర్వాత తగు వ్యాయామాలు చేయటం ద్వారా మున్ముందు మళ్లీ నడుము నొప్పి బారినపడకుండా చూసుకోవచ్చు.

**నిర్లక్ష్యానికి మూల్యమెక్కువ**

నడుము యాంజెనాకు సరైన చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేస్తే.. పురుషాంగానికి రక్తప్రసరణ మందగించి, సామర్థ్య సమస్యలు తలెత్తవచ్చు. రెండో సమస్య- పాదాలకు రక్తప్రసరణ తగ్గిపోవటం. దీనివల్ల పాదాల్లో తీవ్రమైన నొప్పితోపాటు కండ నల్లబారటం, గ్యాంగ్రీన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. సెక్సు సామర్థ్యాన్ని పదిలపరచుకోవటానికీ, పాదాల్ని పరిరక్షించుకోవటానికి మధుమేహులు నడుము యాంజెనా విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిందే.

**పెయిన్ కిల్లర్లు వద్దు:**

నడుము నొప్పితో బాధపడేవారు.. తరచూ డాక్టర్లను మార్చేస్తుంటారు. దీనితో వారు వాడే నొప్పినివారిణ మాత్రల (పెయిన్ కిల్లర్లు) బ్రాండ్లు కూడా ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి.

# గీతం జాతీయస్థాయి మూట్‌కోర్టు పోటీలు ప్రారంభం




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలలో జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు గురువారం తేది: 26-08-2021న ప్రారంభం అయ్యాయి. గీతం మూట్ మరియు అడ్వకసీ కమిటి ఆధ్వర్యంలో ఆగష్టు 29వ తేదీ వరకు గీతం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి పేరుతో ఈ పోటీలను వర్చ్యువల్ విధానంలో ప్రముఖ న్యాయ నిపుణల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 20కి పైగా ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 200 మంది న్యాయ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనున్నారు.

పోటీలను లాంఛనంగా ప్రారంభించిన గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ దేశంలో ఆర్థికంగా బలమైన వారికే కాక సామాన్యులకు సహితం న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలలో పెంచాల్సి ఉందన్నారు. కోర్టుల సంఖ్య న్యాయమూర్తుల సంఖ్య పెరుగుతున్న కేసులకు తగిన విధంగా ఉన్నప్పుడే సత్వర న్యాయం సాధ్యపడుతుందన్నారు. మేధోహక్కులు, కాపీరైట్ వంటి చట్టాలు సమర్థంగా అమలు జరిగితే నూతన ఆవిష్కరణలకు మరికొంత మంది ముందుకు వస్తారని అభిప్రాయపడ్డారు. ధన బలం, కండ బలం కంటే చట్టాలు, మనిషి మేధస్సు సమాజ నిర్మాణానికి అవసరమన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ న్యాయ విద్యను అభ్యషించే యువతకు వృత్తిలో ప్రవేశించడానికి ముందు ప్రాక్టికల్ శిక్షణగా మూట్‌కోర్టు పోటీలు ఉపయోగ పడతాయన్నారు. నవ సమాజ నిర్మాణానికి పటిష్టమైన న్యాయవ్యవస్థ అందుకు తగ్గ నిపుణులు అవసరమన్నారు. చట్టాలను లోతుగా అర్థం చేసుకుని సందర్భానికి తగిన విధంగా అన్వయించుకోవడానికి తగ్గ నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. గీతం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు మాట్లాడుతూ న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెళకువలుపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు, వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ మూట్ కోర్టు పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్బిట్రేషన్ అగ్రిమెంట్ పై ఈ ఏడాది మూట్ కోర్టు పోటీ నిర్వహిస్తున్నామన్నారు.

**న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ హైకోర్టు జడ్జిలు**

గీతం నిర్వహిస్తున్న ఈ మూట్‌కోర్టు పోటీలకు న్యాయనిర్ణేతలుగా అంధ్ర ప్రదేశ్ హైకోర్డు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి, ముంబాయ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తానాజీ వి.నలవాదే వ్యవహరిస్తారని గీతం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు.

# వ్యాక్సినేషన్ ద్వారా కోవిడ్ వ్యాధిని నిర్మూలించండి

## - నగర మేయర్ గొలగాని హర వెంకట కుమారి



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గురువారం జరిగిన మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా, 26వ వార్డులో రామకృష్ణ నగర్ -1 ఎన్జీజీవోస్ కాలనీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సినేషన్ ప్రక్రియను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కరోనా మహమ్మారిని మన రాష్ట్రం నుంచి పూర్తిగా పారద్రోలాలనే దృడ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా మెగా వ్యాక్సిన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు ఒక లక్ష వ్యాక్సిన్లు ప్రత్యేక డ్రైవ్ ద్వారా జివిఎంసి పరిధిలో గల సచివాలయాల్లో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 18 సంవత్సరాలు నిండిన అందరికి, గర్భిణీ స్త్రీలకు మరియు ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల తల్లులకు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని మేయరు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో వ్యాక్సినేషన్ వేసుకునేందుకు వ్యాక్సినేషన్ కేంద్రాలకు ప్రజలు వస్తున్నారన్నారు. ఈ విషయమై ఆయా సచివాలయాల పరిధిలో ఇంకనూ వ్యాక్సినేషన్ వేయించుకోవలసిన వారిని గుర్తించి, వెంటనే వ్యాక్సినేషన్ సెంటర్లకు వచ్చేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని వాలంటీర్లను ఆదేశించారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాక్సినేషన్ కేంద్రాల వద్ద సిబ్బందికి సహకరించి, మాస్కు ధరించి, క్రమ పద్ధతిలో బౌతిక దూరం పాటిస్తూ. మరియు కోవిడ్ నిబంధనలను పాటించాలని అక్కడున్న ప్రజలకు మేయరు విజ్ఞప్తి చేశారు. అనంతరం, సమీపంలో ఉన్న 1086126 నంబరు గల సచివాలయ కేంద్రాన్ని మేయర్ తనిఖీ చేశారు. అక్కడున్న సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు, సంక్షేమ పథకాలు సచివాలయాల ద్వారా అందించాలని మేయర్ అక్కడున్న కార్యదర్శులకు సూచించారు. రోజూ ప్రజల నుండి వస్తున్న అర్జీలను తనిఖీ చేసి, సంబంధిత అధికారుల ద్వారా వచ్చిన వివరాలను వారికి తెలియపరచాలన్నారు. అక్కడున్న మూమెంట్ రిజిస్టర్లను, సిబ్బంది హాజరు పుస్తకాలను మేయర్ తనిఖీ చేశారు. ప్రతి సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలను, సంక్షేమ పథకాలపై చర్యలను, వాటి నిర్వహణ సమగ్రంగా నిర్వహించాలని కార్యదర్శులను మేయరు ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు అందరూ ప్రతిరోజు సచివాలయంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించాలని మేయర్ సిబ్బందిని ఆదేశించారు.

ఈ సచివాలయ సందర్శన కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టరు కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, మూడవ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాల్లో పార్కులు అభివృద్ధిని పరిశీలించిన కమిషనర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాల్లో చేపట్టిన పార్కుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన అన్నారు. ఈ విషయమై గురువారం ఆమె జోన్-2 మధురవాడలో గల ఖాళీ స్థలంలో అభివృద్ధి పనులు జరుగుతున్న ఎ.ఎస్.ఆర్.నగర్ పార్క్ ను పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో గుర్తించిన 800 ఖాళీ స్థలాల్లో పచ్చదనం పెంపొందించుటకు, నగరంలో కాలుష్యం నివారించుటకు ఈ ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పనులు త్వరితగతిన సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత పార్కుల్లో ప్రజల కొరకు వాకింగ్ ట్రాక్లను,పచ్చదనంతో కూడిన పలు రకాల మొక్కలను ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు వేణుగోపాల్, శ్యాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ మెహర్ బాబా, ఎ.డి.హెచ్. ఎం. దామోదర రావు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు కేంద్రం శుభవార్త !

దిల్లీ: దేశ వ్యాప్తంగా అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంక్షేమం కోసం కార్మిక, ఉపాధిశాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ నేడు లాంఛనంగా ఈ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా దేశంలోని అసంఘటిత రంగంలోని కార్మికుల వివరాలను సేకరిస్తారు. అలాగే వారి సంక్షేమం కోసం వివిధ సామాజిక భద్రతా పథకాలను మరింత మెరుగ్గా అమలు చేయడానికి ఉపకరిస్తుంది. ఆధార్‌కార్డు ఆధారంగా కార్మికులు తమ వివరాలను ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల ఆయా కేటగిరిల కింద ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కార్మికులకు అందించే వీలు కలగనుంది.

**ప్రమాధ భీమా రూ.2 లక్షలు**

"భారతదేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగా 38 కోట్ల మంది అసంఘటిత కార్మికుల వివరాలను నమోదు చేయడానికి ఒక వ్యవస్థ తయారు చేయబడుతోంది. దీనిలో వివరాలు నమోదు చేయడం ద్వారా కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సామాజిక భద్రతా పథకాలను పొందడానికి సహాయంగా ఉంటుంది" అని కార్మిక మంత్రి అన్నారు. అలాగే, ఇందులో తమ పేర్లు నమోదు చేసుకున్న అసంఘటిత కార్మికులకు రూ.2.0 లక్షల యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ అందించినందుకు ప్రధాన మంత్రికి శ్రీ భూపేందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఒక వ్యక్తి ప్రమాదానికి లోనై మరణిస్తే/శాశ్వత వైకల్యం చెందితే రూ.2.0 లక్షలు, పాక్షిక వైకల్యం చెందితే రూ.1.0 లక్షలకు అందించనున్నట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది అని అన్నారు.

# తిరుమలలో ఉచిత దర్శనాలకు అనుమతించాలి

## - ధర్మ ప్రచారాన్ని నూతన పంథాలో చేపట్టాలి

## - టీటీడీకి స్వరూపానందేంద్ర స్వామి సూచన



విశాఖపట్నం : కోవిడ్ కారణంగా నిర్వీర్యమవుతున్న హిందూ ధర్మ ప్రచారంపై దృష్టి సారించాలని విశాఖ శ్రీ శారదా హీఠిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం సూచించారు. నూతన పంథాలో ప్రచారం చేపట్టడం ద్వారా కోవిడ్ సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. చాతుర్మాస్య దీక్షలో ఉన్న పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర, శ్రీ స్వాత్మానందేంద్రలను ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు గురువారం రిషికేష్ లో కలిసి ఆశీస్సులు అందుకున్నారు. తిరుమలలో ఉచిత దర్శనాలను కోవిడ్ కారణంగా నిలిపివేయడం సరికాదని, నిర్దిష్ట సంఖ్యలో భక్తులను నిత్యం ఉచిత దర్శనానికి అనుమతించాలని వైవీ సుబ్బారెడ్డికి సూచించారు. నూతన ఆలయాల నిర్మాణంపై శ్రద్ధ చూపుతున్నట్లే, పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు సైతం టీటీడీ కృషి చేయాలని తెలిపారు. దేవాదాయశాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారం కోసం చైతన్య రథాలను నూతనంగా రూపొందించాలన్నారు. వైఎస్సార్ హయాంలో భజన బృందాలను ప్రోత్సహించినట్లే ఈ ప్రభుత్వం హిందూ ధర్మ ప్రచారానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. టీటీడీ నిర్వహణలోని హిందూ ధర్మప్రచార పరిషత్ ద్వారా భజన బృందాలకు ఉచితంగా ప్రచార సామగ్రిని అందజేయాలని సూచించారు. అన్నమయ్య ప్రాజెక్టును ప్రక్షాళన చేయాలని అన్నారు.

దేవాదాయ శాఖలో అనేక లోపాలు కనిపిస్తున్నాయని, వాటిని సరిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చెప్పారు. ఉన్నత ఆలోచనలతో పనిచేసే అధికారులను ఆలయాలకు ఈవోలుగా నియమించాలని అన్నారు. ఖాళీగా ఉన్న వేదపారాయణదారుల పోస్టులను టీటీడీ భర్తీ చేయాలని సూచించారు.

# శనివారము, మంగళవారాలలో 18-45 సం॥ల వారికి ప్రత్యేక కోవిడ్ వ్యాక్సినేషన్

**మొదటి డోస్ జిల్లా వ్యాప్తంగా అన్ని పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి లు, యు హె చ్ సిలలో వ్యాక్సినేషన్ వేయబడుతుంది : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**



విశాఖపట్నం : జిల్లాలో శనివారము (28-8-21), మరియు (31-8-21)లలో 18 నుండి 45 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న వారికి మొదటి డోస్, ప్రత్యేక కోవిడ్ వాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించ బడుతుందని జిల్లా కలక్టరు డా. ఎ. మల్లిఖార్జున ఒక ప్రకటన లో తెలియ జేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పి.హెచ్.సిలు, సి.హెచ్.సి లు, యు.హెచ్. సి లలో కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడు తుందన్నారు.. 18 నుండి 45 సంవత్సరముల మధ్యవారికి మొదటి డోస్ వ్యాక్సినేషన్ వేయబడు తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యసిబ్బంది అందరు అందుకు అవసరమైన ఏర్పాట్లు గావించాలని ఆదేశించారు. వ్యాక్సినేషన్ కేంద్రాలవద్ద కోవిడ్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని స్పష్టంచేశారు. జిల్లాలోని 18 నుండి 45 సంవత్సరములోపు వారందరూ తప్పనిసరిగా శనివారం(28-8-21), మంగళవారము (31-8-21)లలో నిర్వహించే ప్రత్యేక కోవిడ్ వాక్సినేషన్ డ్రైవ్ లో మొదటి డోస్ వాక్సినేషన్ వేయించుకోవాలన్నారు.

# మధురవాడ పి.హెచ్.సి లో మంత్రి అవంతి అకస్మిక తనిఖీ



మధురవాడ : మహా విశాఖ జోన్ 2 పరిధి మదురవాడ పి.హెచ్.సి ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. హాస్పటల్ నిర్వహణ, వసతులును, సిబ్బంది హాజరు పట్టిక తదితర వాటిని అయన పరీశీలించారు. ఆనంతరం నూతనంగా నిర్మించిన అదనపు భవనాన్ని పరిశిలించి వారం లో గా ప్రారంభిస్తమని తెలిపారు, హాస్పిటల్ చుట్టు కాంపౌండ్ వాలు నిర్మించి దానికి రక్షణ వలయంగా కంచెను ఏర్పాటు చెయ్యాలని సూచించారు దానివలన ఆకతాయలు ఏవరు లోనికి ప్రవేశించలేరని తెలిపారు. హాస్పటల్ కావలసిన సిబ్బందిని వెంటనే త్వరలోనే తీసుకుంటమని హామీ ఇచ్చారు, అనంతరం వైద్యులు మంత్రికి రెండో విడత కోవిషిల్డ్ కరోనా వాక్సిన్ చేసారు. కార్యక్రమంలో 5 వ వార్డ్ అధ్యక్షులు పోతిన హనుమంతు రావు, వైద్యలు, సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com